# నేడు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

-జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలు-హాజరుకానున్న 8223 అభ్యర్థులు

-పరీక్ష రాయనున్న 13 మంది దివ్యాంగులు

-పకడ్బందీగా ఏర్పాట్లు -నిమిషం నిబంధన అమలు


సిద్దిపేట డిగ్రీ కళాశాల

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
గ్రూప్-1 ప్రిలిమినరీ రాత పరీక్ష ఈనెల 9న నిర్వహిస్తుండడంతో జిల్లాలో రెవెన్యూ, పోలీసు అధికారుల అధ్వర్యంలో పకడ్బంది ఏర్పాట్లను పూర్తి చేశారు. ఉదయం 10-30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 8223 అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. బయోమెట్రిక్ సిస్టంతో పూర్తి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించనున్నారు. 13 మంది దివ్యాంగ అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ముందు జాగ్రత్త చర్యగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. ఒక్క నిమిషం అలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుతించే ప్రసక్తి లేకపోవడంతో పరీక్ష సమయానికి 2 గంటల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్ష రాసే అభ్యర్థుల నుంచి బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకుంటారు. ఉదయం 10 గంటల తర్వాత పరీక్ష కేంద్రాల గేట్లు మూసి వేస్తారని అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి బ్యాగులు, సెల్‌ఫోన్లు, సా ్మర్ట్ ఫోన్లు, చేతిగడియారాలు, క్యాలిక్యులేటర్ తదితర ఎలక్ట్రానికట్ పరికరాలు అనుమతించడం లేదు. అభ్యర్థులు తమ వెంట పరీక్ష హాల్ టికెట్, పెన్ మాత్రమే తీసుకొని రావాలన్నారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్‌పై పాస్ ఫోర్ట్ సైజ్ ఫోటో అంటించుకొని రావాలని..లేనిచో పరీక్షకు అనుమతించారని అధికారులు తెలిపారు.


**పరీక్ష కేంద్రాలు ఇవే**

సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో 4 సెంటర్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు సెంటర్లు, ఓయూ పీజీ కాలేజీ, ప్రతిభ డిగ్రీ కళాశాల మెదక్ రోడ్డు, వికాస్ హై స్కూల్, శ్రీవాణి హై స్కూల్, ప్రతిభ జూనియర్ కాలేజీ, న్యూ జనరేషన్, జూనియర్ కాలేజ్, అంబిటాస్, బ్రిలియంట్ మైండ్స్ అండ్ రిసోర్స్ కాలేజ్, ఇందిరానగర్ ప్రభత్వ పాఠశాల, హై స్కూల్, ప్రభుత్వ బాలికల పాఠశాల, శ్రీ చైతన్య పాఠశాల, టిఎస్ డబ్యుఆర్ఎస్ బాలికల జూనియర్ కళాశాల మిట్టపల్లి, సురభి మెడికల్ కాలేజీ మిట్టపల్లి పరీక్ష కేంద్రాలన ఏర్పాటు చేశారు.
పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

**144 సెక్షన్ అమలు**

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించే 21 పరీక్ష కేంద్రాల వద్ద ఈనెల 9న 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. పరీక్ష నిర్వహణ కోసం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అడిషనల్ డీసీపీలు 2, ఏసీపీలు 4, సీఐలు 14, ఎస్ఐలు 21, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది 257 మందితో మొత్తం 298 మంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## ఉచిత చేప మందు పంపిణీ

**నిజాంపేట (ఖేడ్), జూన్ 8 ప్రభాతవార్త:**
నిజాంపేట మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా చేప మందు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. శనివారం నిజాంపేటలో ఉచిత చేప మందు పంపిణీ కార్యక్రమాన్ని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజాగౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మృగశిర కార్తె పురస్కరించుకుని ఉచితంగా చేపమందును పంపిణీ చేశారు. చేప మందు పంపిణీ చేస్తున్న గౌడ సంఘం నాయకులకు జిల్లా ఉపాధ్యక్షులు అంజాగౌడ్ అభినందనలు తెలిపారు.


ఉచిత చేప మందు పంపిణీ చేస్తున్న దృశ్యం

# అందోల్ అభివృద్ధికి రూ.211 కోట్ల మంజూరు

-5 మాసాల్లోనే 5వందల కోట్లు మంజూరు

-సింగూరు కాలువ సిసి లైనింగ్, నర్సింగ్ కళాశాలకు నిధులు

-మంత్రి దామోదర్‌కు కాంగ్రెస్ నాయకుల కృతజ్ఞతలు

**పుల్కల్, జూన్ 8, ప్రభాతవార్త:**
అందోలు నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక దృష్టి పెట్టి అందుకు తగు నిధులను మంజూరు చేయిస్తున్నారని మండల కాంగ్రెస్ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన పుల్‌కల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి, దశరథ్, మాజీ డిసిసి డైరెక్టర్ రామచంద్రరెడ్డి, మిన్పూర్ ఎంపిటిసి సభ్యులు దుర్గయ్య, గోవర్ధన్, ఉపాధ్యక్షులు అంజయ్య, మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, బోయిని శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షులు ఉదయ్, ప్రధాన కార్యదర్శి ఏట్టి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మన్నె విఠల్, సిడిఆర్ యువసేన అధ్యక్షులు గాండ్ల విక్రం, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు ఇమ్రాన్, మండల యువజన సంఘాల అధ్యక్షులు బోయిని దామోదర్, మాజీ సర్పంచ్ పడమటి యాదగిర, రైపాడ్ మాణిక్యం, గణపతిలు మాట్లాడుతూ అందోలు ఎమ్మెల్యేగా విజయం సాధించిన దామోదర్ రాజనర్సింహ ఆరు మాసాల్లోనే 211 కోట్ల రూపాయల నిధులను అభివృద్ధికి మంజూరు చేయించారని గుర్తు చేశారు.సింగూరు కాలువలను సీసీ లైనింగ్ ఏర్పాటు చేసేందుకు 168.30 కోట్లను, అందోలులో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణానికి 43 కోట్ల రూపాయలను మంజూరు చేయించిన ఘనత మంత్రి దామోదర్ రాజనర్సింహాకే దక్కిందన్నారు.

**-సింగూరుపై మంత్రి దామోదర్ ప్రత్యేక దృష్టి...**


విలేఖరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

సింగూరు జలాలను నియోజకవర్గంలో సేద్యానికి అందించాలన్న సంకల్పంతో 2003లో దామోదర్ రాజనర్సింహ 102 రోజుల పాటు నిరాహార దీక్షలు నిర్వహించారు. 2004లో దామోదర్ రాజనర్సింహ ఎమ్మెల్యేగా శాసన సభ తలుపులు తట్టడంతో శాసన సభలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో అప్పటి సిఎం స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సింగూరు కాలువల పూడిక తీతకు 89.99 కోట్లను మంజూరు చేశారు. 2014లో డిప్యూటీ సిఎంగా దామోదర్ రాజనర్సింహ కాలువల ద్వార నీటిని విడుదల చేశారు. 2024లో అందోలు, పుల్కల్, చౌటకూరు, మునిపల్లి, సదాశివపేట మండలాల్లోని కాలువలకు సీసీ లైనింగ్ పనులు చేపట్టేందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ 168.30కోట్లను మంజూరు చేయించారు.

**-నర్సింగ్ కళాశాలకు 43కోట్లు...**

అందోలు వద్ద నర్సింగ్ కళాశాలకు నిర్మాణానికి 43 కోట్ల రూపాయలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ 43కోట్లను మంజూరు.చేయించినట్లు మున్సిపల్ చైర్మన్ జి మల్లయ్య, కౌన్సిలర్లు


సింగూరు డ్యాం దృశ్యం

చిట్టిబాబు, నాగరాజు, దుర్గేష్, హరికృష్ణ, కో ఆప్షన్ సభ్యులు అల్లె శ్రీకాంత్, మాజీ వార్డు సభ్యులు పి ప్రవీణ్‌కుమార్‌లు తెలిపారు. గతంలో మార్కెటింగ్ శాఖ మంత్రిగా దామోదర్ రాజనర్సింహ గోదాంలు, మూడు మార్కెట్ యార్డులు ఏర్పాటు చేయించారని, విద్యా శాఖ మంత్రిగా జేఎన్‌టియూ, వ్యవసాయ పాలిటెక్నిక్, సాంకేతిక పాలిటెక్నిక్, పీజీ కళాశాలతో పాటు మండలానికి ఒక విద్యా సంస్థలను ఏర్పాటు చేయించారని గుర్తు చేశారు. బిఎస్‌సి నర్సింగ్ కోర్సులో 60 సీట్ల ఇన్‌టేక్ కెపాసిటీతో కాళోజి నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ నుంచి ఆఫిలియేషన్ పొంది ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ (ఢిల్లీ) నుంచి అనుమతి పొందారన్నారు. 5 మాసాల్లోనే నియోజకవర్గ అభివృద్ధికి 5వందల కోట్ల రూపాయలను మంజూరు చేయించారని ఆనందం వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మణ్, నాయకులు రామకృష్ణ, గుర్రం కృష్ణ, వి సతీష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ త్వరలో కూలిపోవడం ఖాయం

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**జహీరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:**
ఎన్డీఏ ప్రభుత్వం త్వరలోనే కూలిపోవడం ఖాయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వచ్చిన సందర్భంగా పట్టణ శివారులోని భరతన నగర్‌లోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ కేంద్రంలో ఏర్పాటు కాబోతున్న బిజెపి సారధ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎక్కువ రోజులు పరిపాలన సాగించే అవకాశాలు లేవన్నారు. ఇటీవల ముగిసిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజా స్వేచ్ఛను కాపాడే విధంగా ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. బిజెపి పార్టీకి సంపూర్ణ మెజార్టీ రాకపోవడంతో ఇతర పార్టీలపై (ఎన్డీఏ కూటమి) ఆధార పడటంతో త్వరంలోనే ఆ ప్రభుత్వం కూలిపోవడం తధ్యమన్నారు. తెలుగు రాష్ట్రాలకు అన్యాయం చేసిన బిజెపికి చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ మద్దతు ఇవ్వడం సరికాదన్నారు. రాబోయే రోజుల్లో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు తమ వైఖరిని మార్చుకుంటూ మత విద్వేషాలు రెచ్చగొట్టి ఓట్లు దండుకుని రాజ్యమేలుతున్న పార్టీలకే కాకుండా ప్రజాస్వామ్యానం కాపాడే దిశగా ఆలోచ చేసుకుంటే బాగుంటుందని హితువు పలికారు. టిడిపి, జనసేన, వైసిపి పార్టీలు బిజెపి మద్దతు ప్రకటించడం ఎదెక్కడి ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు.


విలేఖరులతో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

బిజెపికి భారత దేశంలో చాలా వ్యతిరేకత ఏర్పడిందని ఎన్నికలు నిరూపించాయన్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్య రామాలయం నిర్మించిన నియోజకవర్గమైన ఫైజాబాద్‌లో బిజెపి ఓడిపోవడం ఇందుకు నిదర్శమన్నారు. కాంగ్రెస్ పార్టీ సంకుచిత భావం వదిలి విశాల దృక్పదంతో ఆలోచిస్తే ఎంకా ఎక్కువ పార్లమెంట్ సీట్లు సంపాదించి ప్రభుత్వం ఏర్పడే అవకాశం ఉండేదన్నారు. జహీరాబాద్‌లో ఇల్లు లేని నిరుపేద ప్రజలకు తమ పార్టీ తరఫున ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు.

**-రామోజీరావు మృతికి ఎమ్మెల్యే సంతాపం...**

రామోజీ గ్రూపు సంస్థ చైర్మన్ రామోజీరావు అకాల మృతి పట్ల ఎమ్మెల్యే సాంబశివరావు సంతాపం ప్రకటించారు. రామోజీరావు పత్రిక రంగానికి ఎంతో సేవ చేశారని, ఆయన మృతి పత్రిక రంగానికి తీరని లోటన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్, జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్, పార్టీ నాయకులు నర్సింలు, అజారుద్దీన్, చిరంజీవి, అశోక్, దత్తురెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృగశిర కారె... జోరుగా చేపల విక్రయాలు

**చిన్నశంకరంపేట,జూన్ 8,ప్రభాతవార్త:**
మృగశిర కార్తె రోజు చేపలు తినడం అనవాయితీగా వస్తుంది. ఈ కార్తె రోజు చేపలు తింటే ఆరోగ్యం బాగుంటుందని చాల మందికి ఓ గట్టి నమ్మకం. శనివారం మృగశిర కార్తె కావడంతో చిన్నశంకరంపేట పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో చేపల విక్రయాలు జోరుగా సాగాయి. చెరువుల దగ్గర, మార్కెట్‌ల వద్ద ఉదయం నుంచే చేపలను కొనడానికి ప్రజలు బారులు తీరారు. ప్రతి రోజు అమ్మె ధరకన్నా 10 నుంచి 20 రుపాయల వరకు అధిక ధరలతో విక్రయాలు జరుపుకున్నారు. శనివారం చాలా మంది మాంసం తినరు కాబట్టి ఆదివారం కూడ అమ్మకాలు సాగే అవకాశం ఉంది.


చిన్నశంకరంపేటలో చేపల విక్రయాలు జరుపుతున్న దృశ్యం

## అందుబాటులో జీలుగ విత్తనాలు

-మండల వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవీన్

**చిన్నశంకరంపేట,జూన్ 8,ప్రభాతవార్త:**
మండల పరిధి గవ్వలపల్లిలోని ఆగ్రో రైతు సేవా కేంద్రంలో జిలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిలుగు విత్తనాల వాడకం వల్ల భూసారం పెరిగి ఎరువుల వినియోగం తగ్గుతుందని, పొలానికి బలం చేకూరుతుందని, పంట దిగుబడి బాగా పెరుగుతుందన్నారు. రైతులు పట్టాపాస్ పుస్తకాలను తీసుకొని వెళ్లి విత్తనాలు పొందవచ్చన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మూగజీవాలను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు : సిపి అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
అనుమతిలేకుండా మూగజీవాలను అక్రమంగా రవాణా చేసే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ డా॥అనురాధ హెచ్చరించారు. శనివారం అమె మాట్లాడుతూ జిల్లా సరిహద్దు గుండా పశువుల అక్రమ రవాణాను కట్టడి చేయడానికి జిల్లాలో అరు చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్రమంగా పశువులు తరలిస్తున్నట్లు సమాచరం ఉన్నచో పోలీసులకు లేదా డయల్ 100, సిద్దిపేట పోలీసు కంట్రోల్ రూం 8712667100 సమాచారం అందించాలన్నారు. రాబోవు బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా పశువులను రవాణా చేసే అవకాశం ఉన్నందున పోలీసులు, పశుసంవర్ధకశాఖ అధికారులు సమన్వయంతో అరు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్రమ తరలింపునకు పాల్పకుండా ముందస్తుగా పకడ్బంధీగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించడానికి పోలీసు యంత్రాంగం ముందస్తు ప్రణాళికలతో కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. వధశాలకు అనుమతి లేని పశువులను, దూడలు, గోవులను అక్రమంగా రవాణా చేయడం చట్ట రీత్యా నేరమని తెలిపారు. పశువులను ఒక చోట నుంచి మరొక చోటికి తరలించడానికి పశువైద్యాధికారి ధృవీకరణ పత్రం తప్పనిసిరగా వెంట ఉండాలన్నారు.
సరిహద్దు చెక్ పోస్టుల వద్ద పోలీసు, పశువైద్యా ధికారులచే వాహనాల తనిఖీలు చేపట్టి పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష, హజరుకానున్న 9672 మంది అభ్యర్థులు

-ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**సంగారెడ్డి బ్యూరో మే 8,ప్రభాతవార్త:**
ఆదివారం జరుగనున్న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వాహణకు అవసరమైన ఏర్పాట్లను సంబందిత అధికారులు పూర్తి చేశారు. సంగారెడ్డి జిల్లాలో నిర్వహిస్తున్న గ్రూప్ 1 పరీక్షకు 9672 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు.హజరయ్యో అభ్యర్థులు పరీక్షలు రాయడానికి జిల్లాలో 16 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 10గంటల అనంతరం ఒక్కనిమిషం అలస్యం అయిన పరీక్షకు అనుమంతిచరని అధికారులు తెలిపారు. పరీక్షలకు హజరయ్యో అభ్యర్థుల సౌకర్యార్థం, సెంటర్‌కు ఒక ఆర్టీసి బస్సును నడుపనున్నట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలను సులభంగా తెలుసుకనేందుకు, సౌకర్యంగా ఉండేవిధంగా ప్రధాన రోడ్లు, చౌరస్తాల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. మూడు కేంద్రాలకు ఒకటి చోప్పున ఒక అంబులెన్సును ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. పరీక్షకేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్‌లు మూసి ఉంచాలని,


సంగారెడ్డిలోని పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్

పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రుపేష్ తెలిపారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వాహణకు చేసిన ఏర్పాట్లను శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పరిశీలించారు. అవసరమైన చర్యల గురించి సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు.

## హత్నూర మల్లన్న గుట్ట ప్రాంతాన్ని సందర్శించిన ఫారెస్టు అధికారిణి

-లభించని పుల సంచరించిన ఆనవాళ్ళు


మల్లన్న గుట్టలో వివరాలు సేకరిస్తున్న ఫారెస్టు అధికారి

**హత్నూర జూన్ 8,ప్రభాతవార్త:**
హత్నూర గ్రామశివారులోని మల్లన్న గుట్టప్రాంతంలో పులి సంచరించిన ఆనవాళ్ళు అభించలేదని ఫారెస్టు అధికారులు తెలిపారు. శనివారం మల్లన్నగుట్టపరిసరప్రాంతాన్ని డిప్యూటి ఫారెస్టు రెంజ్ అధికారి షాహిన్ తరన్నుమ్ సందర్శించారు.పలువురి స్థానికులతో మాట్లాడి, ఇందుకు సంబందించిన వివరాలు సేకరించారు. ఈసందర్భంగా అమే మాట్లాడుతూ, మల్లన్న గుట్ట ఏరియాలో పుల సంచరించినట్లు పిర్యాదులు వచ్చాయని,దానిని పురస్కరించుకొని పరిసర ప్రాంతాన్ని పరిశీలించామని అన్నారు. పుల సంచరించినట్లు ఆనవాళ్ళు లభించలేదని డిప్యూటి ఫారెస్టు రెంజ్ అధికారి షాహిన్ తరన్నుమ్ అన్నారు.గతంలో ఇక్కడ ఎప్పుడు పులిసంచరించిన అనవాళ్ళులేవని తమ విచారణలో తేలిందని అన్నారు.

## దొంగతనాలకు పాల్పడిన ఇరువురు దొంగల అరెస్ట్


కట్కూర్‌క్రాస్‌లో దొంగతనాలకు పాల్పడిన ఇరువురు దొంగల అరెస్ట్

**అక్కన్నపేట,జూన్8, ప్రభాతవార్త**
అక్కన్నపేట మండలం అంతకపేట గ్రామంలో మే నెల 19న ఇరువురు దొంగతనాలకు పాల్పడిన సంఘటనలో నిందితులైన ఇరువురిని అక్కన్నపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వివరాలు ఇలా ఉన్నాయి అంతకపేట గ్రామంలో మే నెలలో యాదాద్రి జిల్లాకు చెందిన మోత్కురు గ్రామానికి చెందిన సిరిగిరి సాయాబాబా అలియాస్ సాయికుమార్,పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామానికి చెందిన గ్రంధం అర్జున్‌లు ఈ రోజు పోలీసులు అక్కన్నపేట కట్కూర్ క్రాస్‌రోడ్డులో తనిఖీలు నిర్వహిస్తుండగా ద్విచక్రవాహనం వస్తున్న వీరిని అనుమానాస్పదంగా ఉండటంతో ఆపి తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా నిందితుల వద్ద సరైన సమాచారం ఏమీ లేకపోవడంతో వీరిని అదుపులోకి అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్ అదుపులోకి తీసుకుని విచారణ చేశారు.వీరివద్ద నుండి సుమారు మూడు లక్షల బంగారు ఆభరణాలతో పాటు వెండి అభరణాలు స్వాధీనం చేసుకుని వారివద్ద ఉన్న దొంగిలించిన ద్విచక్రవాహనం యూనికాన్‌ను సైతం పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు, నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ వివేక్ చెప్పారు.ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్‌సిబ్బంది హరీష్, యాదగిరి,రాజ్‌కుమార్‌లను ఎస్ఐ వివేక్ అభినందించారు.గతంలో ఈ ఇరువురు నిందితులు దొంగతనాలు చేసి జైలు జివితం గడిపివచ్చారని తెలుపుతూ వీరు తమ వ్యసనాల కోసం దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఆయన వివరించారు.

## హంతకుడు చెప్పిన రెండో మర్డర్ కథ

**పాపన్నపేట, జూన్ 8, ప్రభాతవార్త:** ఓ హత్య కేసులో నిందితుడు చెప్పిన సాక్ష్యం ఆధారంగా మరో మహిళ హత్య మిస్టరీ వీడింది. మే 28న సదాశివపేటకు చెందిన బస్వరాజ్ ఏడుపాయల ప్రాంతంలో ఆనెల్లి అనసూయను హత్య చేశాడు. ఈ సంఘటనలో బస్వరాజ్‌ను అరెస్టు చేసి పోలీసులు విచారణ చేపట్టగా తాను మరో మహిళ హత్య చేసినట్లు వెల్లడించినట్లు ఎస్ః నరేశ్ తెలిపారు. శనివారం కోడి గుడ్ల పోచమ్మ (40) శవాన్ని ఏడుపాయల్లో కనుగొన్నట్లు తెలిపారు. సదాశివపేటలో నివాసం ఉంటున్న కోడి గుడ్ల పోచమ్మ సదాశివపేట హోటల్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తోందని, పోచమ్మకు కూతురు, ముగ్గురు కొడుకులు ఉన్నారన్నారు. 15 రోజుల క్రితం నుంచి పోచమ్మ కానరాకుండా పోవడంతో కుటుంబ సభ్యులు సదాశివపేట పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేశారన్నారు. అనుసూయ హత్య కేసులో నిందితుడైన బస్వరాజ్ ఇచ్చిన సమాచారం మేరకు పోచమ్మ శవాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ వివరించారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన


సిఐ సైదాకు జ్ఞాపిక అందజేస్తున్న ఎన్‌సిసి లెఫ్టినెంట్ భవాని

**గజ్వేల్, జూన్ 8 (ప్రభాతవార్త):**
అపరిచితుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ మాట్లాడడం మంచిదికాదని గజ్వేల్ సిఐ సైదా పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని బాలుర విద్యా సముదాయంలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు సెల్‌ఫోన్‌లో వచ్చే వీడియో కాల్స్ మాట్లాడడం, తర్వాత వారిని డబ్బులు అడుగుతూ బ్లాక్‌మెయిల్ చేయడం, అమ్మాయిల ఫోటోలు మార్ఫింగ్ చేయడం, గొంతు మార్చి మాట్లాడడం వంటి పనులు చేస్తూ పర్సనల్ డేటా అంతా రాబడతారని, కావున విద్యార్థులు అపరిచితుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ మాట్లాడవద్దన్నారు. అంతేకాకుండా ఎటువంటి పరిస్థితుల్లో కూడా ఆన్‌లైన్ ఫోన్ కాల్స్‌కి ఓటిపి నెంబర్లు చెప్పవద్దని, తెలియని లింక్స్ డౌన్‌లోడ్ చేసుకోవద్దని, ఆన్‌లైన్‌లో గేమ్స్ ఆడవద్దని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి లెఫ్టినెంట్ అధికారి భవాని తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల డెవలపర్స్‌లో గంజాయి మొక్కలు ధ్వంసం


అక్రమంగా సాగుచేస్తున్న గంజాయి మొక్కలను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

**జహీరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:**
ఎసి ఎన్ఫోర్స్మెంట్ మెదక్ డివిజన్ ఎక్సైజ్ బృంధం తిరుమల డెవలపర్‌లో తనిఖీలు నిర్వహించి అక్రమంగా సాగు చేస్తున్న గంజాయి మొక్కలను ధ్వంసం చేశారు. జహీరాబాద్ పట్టణ సమీపంలోని తిరుమల డెవలపర్స్‌లో గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు తెలుసుకున్న ఎన్ఫోర్స్మెమెంట్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని అక్రమంగా సాగు చేస్తున్న 12 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడంతో పాటు సాగు చేస్తున్న ఎ రాఘవరెడ్డిని అదుపులోకి తీసుకున్నట్లు సిఐ పి వీణరెడ్డి తెలిపారు. గంజాయి మొక్కల విలువ 1.20 లక్షల ఉంటుందన్నారు. సోదాలో ఎస్ఐ ఎ అనిల్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఎండి అలీమ్, కానిస్టేబుళ్లు పి అనిల్ కుమార్ డి మల్కయ్యలు ఉన్నారు.

# అక్షర యోధుడికి అశ్రునివాళి

### -రామోజీరావు మృతితో విషాదఛాయలు

**హైదరాబాద్, జూన్ 8 ప్రభాతవార్త**

రామోజీ గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు కన్నుమూశారు. శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది ఎదురవడంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచా రు. అనంతరం ఆయన పార్థివదేహాన్ని రామోజీ ఫిల్మ్‌సిటీకి తరలించారు. ఈ సందర్భంగా ఫిలింసిటీలో విషాదఛాయలు అలుముకున్నాయి. రామోజీరావుకు నివాళులు అర్పించేందుకు పెద్ద సంఖ్యలో నగరానికి చెందిన సినీ, రాజకీయ ప్రముఖులు తరలివెళ్లారు. హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేష్, మాధవరం కృష్ణారావు, దానం నాగేందర్, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ తదితరులు రామోజీరావు పార్థివదేహం వద్ద నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అక్షర యోధుడుగా పేరున్న రామోజీ తెలుగు రాష్ట్రాలకు, దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.



రామోజీరావు పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, దానం నాగేందర్ తదితరులు

## ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి

### -ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నర్సింహ్మ డిమాండ్

**సైఫాబాద్, జూన్ 8 ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) లోని స్టేట్ ప్రోగ్రాం మేనేజ్మెంట్ యూనిట్, డిస్టిక్ ప్రోగ్రాం మేనేజ్మెంట్ యూనిట్ ఉద్యోగులను బేషరుతుగా రెగ్యులర్ చేయాలని ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన ఎస్‌పియుం, డిపిఎం యూనిట్ల సమావేశం కరీంనగర్ డిపిఓ టి.రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎం.నర్సింహ్మ మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్‌లో గత 16 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న ఉద్యోగులందరిని తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని కోరారు. పది సంవత్సరాలు పనిచేసి రిటైర్ అయిన ఉద్యోగులకు పది లక్షల రూపాయలు లైఫ్‌టైం గ్రాడ్యూటితోపాటు డ్యూటిలో మరణించిన ఉద్యోగులకు 20 లక్షల రూపాయలు వారి కుటుంబానికి అందించాలని నర్సింహ్మ డిమాం డ్ చేశారు. ఈ సమావేశంలో ఎఐటియుసి నాయకులు తోట రామాంజనేయులు, డిపిఓ లు టి.స్వామి, సిద్ధార్థ, టి.సంతోష్, కే.విశాలరాణి, ఎం.దుర్గా, డిఎఎంలు ఆర్.నర సయ్య, కె.వెంకటరమణ, ఎం.శ్రీవిద్య, కె.సంతోషి, డిడిఎంలు టి.నాగరాజు, క్వాలీటి మేనేజర్ ఎస్.విద్యాసాగర్, జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు

### : ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్, జూన్ 8 ప్రభాతవార్త:** ఈనాడు గ్రూపు సంస్థల అధినేత, పద్మవిభూషణ్ రామోజీరావు మరణం తెలుగు రాష్ట్రాలతో పాటు విశ్వ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు తీరని లోటని సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తెలిపారు. నిబద్ధత కలిగిన జర్నలిజం రంగంలో రాణించి, మీడియా రంగంలో తన చెదరని ముద్ర వేయడంతో పాటు తాను చెపట్టిన అన్ని వ్యాపారాల్లో సృజనాత్మకత, విలువలను పాటించి అందరికి ఆదర్శంగా నిలిచారని పద్మారావు గౌడ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సినిమా రంగంలో కూడా తన ప్రత్యేకతను చాటుకు న్నారని, విలక్షణ చిత్రాలను నిర్మించి తెలుగు వారి కీర్తిని దశదిశలా చాటారని కొనియాడారు.

# కౌన్ బనేగా "సెంట్రల్ మినిస్టర్"

### -రేసులో కిషన్‌రెడ్డి, ఈటెల రాజేందర్
### -ఇప్పటికే లాబీయింగ్ చేస్తున్న నేతలు
### -గ్రేటర్‌లో ఎవరికి ఛాన్స్ వస్తుందని జోరుగా చర్చ



ఈటెల



కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:**

నేడు ప్రధానిగా నరేంద్రమోదీ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రం నుంచి ఎవరు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారనే చర్చ జోరుగా సాగుతుంది. ఇప్పటికే నేతలు ఎవరికి వారు లాబీయింగ్ చేసకుంటున్నారు. ఎలాగైనా కేంద్రమంత్రి వర్గంలో స్థానం దక్కించుకోవాలని ఉవ్విళ్లురుతున్నారు. రాష్ట్రంలో మొత్తం 8 లోక్‌సభ స్థానాలు గెలుచుకోగా అందులో మూడు స్థానాలు గ్రేటర్ పరిధిలో ఉన్నాయి. సికింద్రాబాద్ నుంచి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, మల్కాజ్‌గిరి నుంచి ఈటెల రాజేందర్, చేవేళ్ల నుంచి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపొందారు. ఈనేపథ్యంలో వీరిలో ఒకరికి కేంద్ర మంత్రి పదవి గ్యారంటీ అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో నగరానికి చెందిన బండారు దత్తాత్రేయకు వాజ్‌పేయ్, మోదీ హయాంలోనూ మంత్రి పదవులు లభించాయి. కేబినెట్ మంత్రితోపాటు కేంద్ర సహాయ మంత్రిగా కూడా ఆయన పనిచేశారు. అలాగే సికింద్రాబాద్ నుంచి రెండోసారి ఎంపిగా గెలిచిన కిషన్‌రెడ్డి సైతం మోదీహయాంలో తొలుత హోంశాఖ సహాయమంత్రి, ఆతర్వాత పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖల మంత్రిగా అవకాశం దక్కింది. అయితే ఈసారి కూడా కిషన్‌రెడ్డికే అవకాశం దక్కుతుందని ఆయన అభిమానుల్లో చర్చ జరుగుతుంది. అలాగే ఇప్పటికే కిషన్‌రెడ్డికి రెండుసార్లు అవకాశం దక్కింది, రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా ఆయనే ఉన్నారు కాబట్టి కొత్త వారికి అవకాశం లభిస్తుందన్న అభిప్రాయాలు సైతం వినిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో మల్కాజ్‌గిరి నుంచి గెలుపొందిన ఈటెల రాజేందర్‌కు కూడా కేంద్రమంత్రి పదవి వరించే అవకాశం ఉందన్న చర్చ ప్రజల్లో జోరుగా నడుస్తుంది. గతప్రభుత్వ హయాంలో కీలకపాత్ర పోషించడం, అన్నివర్గాలను కలుపుకునపోయే తత్వం తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని తగిన ప్రాధాన్యం ఇవ్వవచ్చునని తెలుస్తుంది. రాష్ట్రం నుంచి ఒకవేళ సామాజిక వర్గాల వారీగా ఇవ్వాలనుకుంటే ఓసిగా కిషన్‌రెడ్డి లేదా డికె అరుణ, బిసిలకైతే ఈటెలరాజేందర్ లేదా బండిసంజయ్‌లకు అవకాశం దక్కవచ్చునసే వార్తలు వినిపిస్తుంది.

# పార్కింగ్ సమస్యలకు చెక్ ..

### -త్వరలో "మల్టీలెవల్ పార్కింగ్ సిస్టమ్"
### -రద్దీప్రాంతాల్లో ఏర్పాటుకు జిహెచ్‌ఎంసి చర్యలు
### -మొదటగా కెబిఆర్ పార్కు వద్ద ఏర్పాటుకు నిర్ణయం



పార్కింగ్

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:**

నగరంలో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యకు చెక్‌పెట్టేందుకు జిహెచ్‌ఎంసి చర్యలు తీసుకుంది. పార్కింగ్ స్థలాల కొరతను తీర్చిదిద్దేందుకు మల్టీలెవల్ పార్కింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. అందులోభాగంగా ముందుగా రద్దీ ఎక్కువగా ఉండే కెబిఆర్ పార్కులో ఈసిస్టంను అయాలని నిర్ణయించింది. దీనికి 3కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. 405 చదరపు మీటర్ల విస్తీర్ణంలో కార్లు, బైక్‌లు పార్కింగ్ చేసేందుకు దీనికి నిర్మించనున్నారు. 70శాతం కార్లు, 30శాతం బైక్‌ల పార్కింగ్ కోసం ఈప్రాజెక్ట్ రూపకల్పన చేశారు. ప్రతిరోజు ఉదయం 5గంటల నుంచి రాత్రి 11గంటల వరకు ఈమల్టీలెవల్ పార్కింగ్ తెరిచి ఉంచుతారు. పార్కింగ్ చేసే దగ్గర సిసి కెమెరాలు, లైటింగ్ కూడా ఏర్పాటు చేస్తారు. అలాగే త్వరలో నాంపల్లి మెట్రో స్టేషన్ సమీపంలో కూడా ఇలాంటి మల్టీలెవల్ పార్కింగ్ సిస్టమ్ జిహెచ్‌ఎంసి ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తుంది. 10అంతస్తుల బిల్డింగ్‌లో ఐదు అంతస్తులు వ్యాపారులకు, మరో ఐదు మల్టీ లెవల్ పార్కింగ్, షాపింగ్ మాల్స్‌కు కేటాయించనున్నట్లు తెలుస్తుంది.

## ఎమ్మెల్యేగా శ్రీగణేష్ గెలుపుతో కంటోన్మెంట్‌లో సంబురాలు



బైక్‌ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు, ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**కంటోన్మెంట్, జూన్ 8 ప్రభాతవార్త :**

కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా శ్రీగణేష్ గెలుపొందిన సందర్భంగా శనివారం 150 వ డివిజన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు భారీ బైకుర్యాలీ నిర్వహించి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా పార్లమెంట్ ఇంచార్జి మైనం పల్లి హనుమంతరావు హాజరయ్యారు. మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకులు అల్లాడి గౌరి శంకర్, చిత్రబోయిన సంతోష్ యాదవ్‌ల ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బైక్ ర్యాలీతో పాటు వివిధ కళాబృందాలచే భారీ ఎత్తున విన్యాసాలు చేసి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు ఘనస్వాగతం పలుకుతూ పూలు చల్లి అభినందనలు తెలిపారు. అనంతరం నాయకులు చిత్రబోయిన సంతోష్ యాదవ్ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సి.కృష్ణ యాదవ్, గొల్లకిట్టు, బాబురావు ముదిరాజ్, నందికంటి రవి, బద్రీనాథ్ యాదవ్, ఆర్డీనగేష్ యాదవ్, డి.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థలు ప్రారంభం కానున్నందున మార్కెట్లలో విపరీతమైన రద్దీ

**చార్మినార్, జూన్ 8 ప్రభాతవార్త :**

విద్యా సంస్థలు మరో మూడు రోజులలో ఈ నెల 12వ తేదీ నుంచి తిరిగి తెరుచుకోనున్నాయి. పాఠశాలలకు వేసవి సెలవులు 11వ తేదీతో ముగియనున్నాయి. బుధవారం నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్న సందర్భంగా చార్మినార్, ముర్గీచౌక్ ప్రాంతాలలోని మార్కెట్లు కొనుగోలుదారులతో రద్దీగా ఉంటున్నాయి. హైదరాబాద్ పాతనగరంలో ఎక్కువ బీద ప్రజలు నివాసం ఉంటున్నారు. కాగా పాతబస్తీలోని పలు మార్కెట్లలో స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు తక్కువ ధరలకు లభిస్తున్నాయి. దీంతో పాతబస్తీకి చెందిన బీద విద్యార్థులు చార్మినార్, ముర్గీచౌక్, మహ్మద్ క్యాప్ మార్ట్, శాలిబండ, మోతీగలీ, మొగల్‌పుర, ఛత్తాబజార్ ప్రాంతాలలో విక్రయిస్తున్న షాపులలో నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగులను కొనుగోలు చేస్తున్నారు. విద్యార్థులు పాత పాఠ్య పుస్తకాలు ఖరీదు చేయటంతో ముర్గీచౌక్ మార్కెట్ కొనుగోలు దారులతో కళకళ లాడుతున్నది. కాగా పాఠశాలలు ప్రారంభం కాగానే ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, స్కూట్ యూనిఫాంలను అందజయనున్నామని చార్మినార్ మండలం ఉప విద్యాశాఖాధికారి ఐ.నెహ్రూ నెహ్రూ బాబు వెల్లడించారు.

## తాళం వేసిన ఇంట్లో పట్టపగలు చోరీ..

**కొంపల్లి, జూన్ 8, ప్రభాతవార్త :** నిజాంపేట్‌లో పట్ట పగలే దొంగతనం జరిగి నగదు, నగలు ఎత్తుకెళ్లిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీలో నివాసం ఉండే షేక్ అబ్దుల్ గఫార్ వృత్తి రీత్యా టైలర్. జర్నలిస్ట్ కాలనీలోని తన ఇంటికి శుక్రవారం తాళం వేసి టైలరింగ్ పనుల నిమిత్తం షాప్‌కి వెళ్లాడు. ఇంట్లో కుటుంబ సభ్యులు సైతం లేకపోవడంతో దొంగలు ఇంట్లోకి చొరబడి ఇంటికి వేసిన తాళానికి మరో డూప్లికేట్ కీతో తాళం తీసి తాపీగా దొంగతనానికి పాల్పడ్డారు. బీరువాలో ఉన్న రూ. 5లక్షలు నగదు, 10 తులాలు బంగారం దోచుకెళ్లారు. రాత్రికి టైలరింగ్ విధులు ముగించుకొని ఇంటికీ వచ్చిన అబ్దుల్ గఫార్ బెడ్ రూమ్‌లోకి వెళ్లి చూడగా బీరువా ఓపెన్ చేసి ఉంది. అనుమానంతో బీరువాను పరిశీలించగా బీరువాలో ఇళ్లు కొనేందుకు దాచిన రూ.5లక్షలు నగదుతో పాటు 10తులాల బంగారం కనిపించలేదు. దొంగతనం జరిగినట్లుగా గ్రహించి బాచుపల్లి పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. దొంగతనం జరిగిన ఇంటిని బాచుపల్లి క్రైమ్ పోలీసులు పరిశీలించి ఆధారాలు సేకరించారు. ఈ ఘటన పట్టపగలే జరగడం తాళం కూడా వేసి ఉండడం చూస్తుంటే తెలిసనవారి పనిగానే స్థానికులు అనుమానిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## హైదరాబాద్ శివార్లలో రౌడీషీటర్ హత్య

### -గొంతు కోసి కడతేర్చిన ప్రత్యర్థులు

**సరూర్‌నగర్, జూన్ 8 ప్రభాతవార్త:**

హైదరాబాద్ నగర శివార్లలో ఓ రౌడీషీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. పాత కక్షలతో ప్రత్యర్థులు గొంతు కోసి కిరాతకంగా హత్య చేశారు. ఈ సంఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్మన్‌ఘాట్ ఇన్నర్ రింగ్ రోడ్డులోని అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో నిర్మానుష్య ప్రదేశంలో నందనవనంకు చెందిన సలా ్మన్ (25) అనే యువకుడు గొంతు కోయబడి కత్తిపోట్లతో ఉండగా సమాచారం అందుకున్న సోదరుడు అర్బాజ్ ఖాన్ చికిత్స నిమి త్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించాడు. అయితే అప్పటికే అతను మృతి చెందినట్లు డాక్టర్ ధృవీ కరించారు. ఈ మేరకు మృతుని తల్లి షబానా బేగం మీర్‌పేట్ పిఎస్‌లో ఫిర్యాదు చేసింది. అయితే హత్యకు గురైన సలా ్మన్ మీర్‌పేట్ పిఎస్‌లోనే రౌడీషీటర్‌గా నమోదై ఉన్నాడు. అంతేకాకుండా ఇతనిపై పిడి యాక్టు కూడా ఉంది. మతాంతర వివాహం చేసుకున్న సోదరి షబానా ఫాతిమా భర్త దాసరి సురేందర్ అలియాస్ సూరి చేతిలో హత్యకు గురైనప్పటి నుండి సల్మాన్‌కు, సురేందర్‌కు మధ్య కక్షలు ఉన్నాయి. అయితే పథకం ప్రకారం సూరి అతని అనుచరులు సల్మాన్‌ను అయ్యప్ప దేవాలయం సమీ పంలోని నిర్మానుష్య ప్రదేశానికి రప్పించి అక్కడ దారుణంగా హత్య చేసినట్లుగా పోలీసులు ప్రాథ మికంగా నిర్ధారించారు. ఈ మేరకు ఆ దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రాత్రి 11 తర్వాత అందుబాటులో లేని మెట్రోలు

### - రైళ్ల వేళలను సరిచేయాలంటున్న ప్రయాణికులు



**హైదరాబాద్, జూన్ 8 ప్రభాతవార్త**

మెట్రో రైళ్ల వేళలను మార్చకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. హైటెక్‌సిటీ నుంచి కూడా మెట్రో అందుబాటులో ఉంది. కానీ ఉదయంపూట సర్వీసులు లేకపోవడంతో ఆటోలు, క్యాబ్‌లలో రెట్టింపు చార్జీలు చెల్లించాల్సి వస్తోంది. ప్రస్తుతం నగరంలోని వివిధ మార్గాల్లో మెట్రో రైళ్లు ఉదయం 6 గంటలకు ప్రారంభమవుతున్నాయి. రాత్రి 11 గంటలకు ఆఖరి రైలు చివరి స్టేషన్ నుంచి బయలుదేరుతోంది. వినాయ నిమజ్జన వేడుకలు.. క్రికెట్ మ్యాచ్‌లు వంటి ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే మెట్రో వేళలను పొడిగిస్తున్నారు. కానీ రెగ్యులర్ ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉదయం 5 గంటల నుంచే రైళ్లను అందుబాటులో ఉంచితే ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది.

కొంతకాలంగా నగరంలో సిటీలైఫ్ పెరిగింది. అర్ధరాత్రి వరకు వేడుకలు, ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. రెస్టారెంట్‌లు, మార్కెట్‌లు అందుబాటులో ఉంటున్నాయి. మరోవైపు నగరాన్ని సందర్శించేందుకు వచ్చే పర్యాటకులు కూడా నచ్చిన ప్రాంతాల్లో రాత్రి వేళల్లో ఎక్కువ సమయం గడిపేందుకు ఆసక్తి చూపుతున్నారు. కొత్త సచివాలయం కొలువుదీరిన తర్వాత ఆ భవనాన్ని, నెక్లెస్‌రోడ్డులోని అంబేద్కర్ విగ్రహాన్ని, తెలంగాణ అమరుల స్మారకాన్ని సందర్శించే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. వారు రాత్రి పూట ఏ కొంచెం ఆలస్యంగా బయలుదేరినా గమ్యం చేరుకోవడం కష్టమే. రాత్రి 11 దాటిన తరువాత సిటీ బస్సులు అందుబాటులో ఉండడంలేదు. ఆటోవాలాలు ప్రయాణికులను దోచుకుంటున్నారు. రాత్రి సిటీకి చేరుకొనే దూరప్రాంతాల ప్రయాణికులకు, సిటీ నుంచి బయలుదేరేవారికి ప్రయాణం మరింత భారంగా మారింది.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌తో పాటు నాంపల్లి రైల్వే స్టేషన్, బేగంపేట్, హైటెక్‌సిటీ, లింగంపల్లి స్టేషన్‌ల నుంచి కూడా ప్రయాణికుల రాకపోకలు భారీగా పెరిగాయి. మహాత్మాగాంధీ బస్సు స్టేషన్, జూబ్లీ బస్‌స్టేషన్, ఎల్‌బీనగర్, ఉప్పల్ వంటి కూడళ్ల నుంచి కూడా తెల్లవారుజామున ప్రయాణికుల రాకపోకలు ఎక్కువే. రాత్రి 10 గంటలు దాటిన తర్వాత నగరానికి వచ్చే రైళ్లు కూడా ఎక్కువగానే ఉన్నాయి. ప్రస్తుతం నాగోల్ నుంచి రాయదుర్గం వరకు, ఎల్‌బీనగర్ నుంచి మియాపూర్ వరకు, ఎంజీబీఎస్ నుంచి జేబీఎస్ వరకు ప్రధాన రైల్వే స్టేషన్‌లకు మెట్రో స్టేషన్‌లు చాలా వరకు అందుబాటులోనే ఉన్నాయి. ఎల్‌బీనగర్, మియాపూర్ వంటి దూర ప్రాంతాల నుంచి సికింద్రాబాద్, నాంపల్లి స్టేషన్‌లకు చేరుకోవచ్చు. ఈ క్రమంలో ప్రతి శుక్ర, సోమవారాల్లో ప్రయోగాత్మకంగా చేసిన మార్పులను దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల డిమాండ్ మేరకు సర్వీసులను రెగ్యులర్ చేయనున్నట్లు ఎల్‌అండ్‌టీ మెట్రో తెలిపింది. సాధారణంగా ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు మాత్రమే మెట్రో రైళ్లు అందుబాటులో ఉంటాయి. ప్రయాణికుల సౌకర్యం కోసం ట్రయల్ ప్రాతిపదికన సోమ, శుక్రవారాల్లో మాత్రమే సర్వీస్ వేళలను పొడిగిస్తున్నాం అని అధికారులు స్పష్టం చేశారు. ఇదే వేళలను మిగతా రోజుల్లోనూ కొనసాగిస్తే ఎంతో ప్రయోజనం ఉంటుందని ప్రయాణికులు చెబుతున్నారు. ఈ దిశగా మెట్రో రైల్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రయాణికుల రద్దీ, డిమాండ్‌కు అనుగుణంగా మెట్రో వేళలను సైతం క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## సెల్‌ఫోన్ల చోరీకి పాల్పడుతున్న దొంగల అరెస్టు



వివరాలను వెల్లడిస్తున్న ఈస్ట్‌జోన్ డీసీపీ గిరిధర్ రావుల, చిత్రంలో ఏసీపీ జగన్, ఇన్స్‌పెక్టర్ రాజెందర్ తదితరులు

**తార్నాక, జూన్ 8 ప్రభాతవార్త :**

సెల్‌ఫోన్లను స్నాచింగ్ కు పాల్పడుతున్న దొంగలు, బైక్‌లను తస్కరించి తప్పించుకు తిరుగుతున్న రెండు ముఠాలకు చెందిన దొంగలను ఓ.యూ పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు ఓ.యూ ఏసీపీ కార్యాలయంలో శనివారం నిందితులన వివరాలను ఈస్ట్‌జోన్ డీసీపీ గిరిధర్ రావుల, ఓ.యూ ఏసీపీ జగన్ వెల్లడించారు. చిత్రనాక గౌలిపురకు చెందిన కంసాల అరుణ్‌కుమార్ అలియాస్ నాని(23) పాత నేరస్తుడు. సెల్‌ఫోన్ స్నాచింగ్, బైక్ దొంగతనాలకు పాల్పడి పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చాడు. ఇతనిపై మొగల్‌పుర, ఫలక్‌నుమా, అబిడ్స్, సరూర్‌నగర్ పిఎస్‌లల్లో ఆరు కేసుల్లో నిందితుడుగా ఉన్నాడు. ప్రస్తుతం సరూర్‌నగర్ మండలాఫీస్ సమీపంలో నివాసముంటున్నాడు. అదే ప్రాంతానికి చెందిన తస్మద్ స్నేహ అలియాస్ నిక్కు(20)ని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. తనతో భార్యను కూడా దొంగతనాలు చేయిస్తున్నాడు. చాధర్‌ఘాట్‌కు చెందిన పనగంటి రఘుబాబు(20), మరో మైనర్‌తో కలిసి ఒక ముఠాగా ఏర్పాడ్డారు. మల్కాజిగిరి వసంతపురి కాలనీకి చెందిన డెకరేషన్ పనులు చేసే బూస శాంసన్ అలియాస్ టింకు(19), అదే ప్రాంతానికి చెందిన ప్రైవేట్ ఉద్యోగి కొణిపాక ప్రశాంత్ అలియాస్ చింటు (21), లాలాపేట్ శాంతినగర్‌కు చెందిన మల్తుంకార్ మధు (19) మరో ముఠాగా ఏర్పడి సెల్‌ఫోన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. ఈ రెండు ముఠాల సభ్యులు వారు చోరి చేసిన బైకులపై రాత్రి సమయాల్లో రోడ్లపై తిరుగుతూ, ఫుట్‌పాత్, బస్టాప్‌లల్లో, ఒంటరిగా వెళ్లుతున్న వారిని లక్ష్యంగా చేసుకొని సెల్‌ఫోన్లను దొంగిలించి తప్పించుకుంటున్నారు. చోరి చేసిన ఫోన్లను ఎండి ఊరుఫ్, షేక్ అలీ, వి.రాజులకు తక్కువ ధరలకే విక్రయించి వచ్చిన డబ్బుతో జల్సాలకు పాల్పడుతున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ ప్రారంభించిన పోలీసులు డెకాయిట్ ఆపరేషన్ చేసి రెండు ముఠాలను పట్టుకొని 22 సెల్‌ఫోన్లను, నాలుగు బైకులను స్వాదీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓ.యూ ఇన్స్‌పెక్టర్ ఎన్.రాజెందర్, క్రైం ఎస్సై సిహెచ్.రవి ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చేపప్రసాదానికి పోటెత్తిన జనం











**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:**

నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో చేపప్రసాదం పంపిణీ ప్రారంభమైంది. శనివారం మొదటిరోజు చేపమందు వేసుకునేందుకు తెలుగు రాష్ట్రాల తో పాటు బిహార్, యూపీ, చత్తీస్‌ఘడ్, ఢీల్లీ, హర్యానా రాష్ట్రాల నుంచి ప్రజలు తరలివచ్చారు. వేలాదిమందితో రాకతో నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్ కిక్కిరిసిపోయింది. మందు కోసం అస్తమా బాధితులు పోటెత్తడంతో క్యూలైన్లలో మూడు నాలుగు గంటల సమయం పడు తుంది. ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు జనం భారీగా తరలిరావడంతో ఆప్రాంతం లో ట్రాఫిక్ జాం అయ్యింది. ఆదివారం ఉదయం 11గంటల వరకు చేప ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు నిర్వహాకులు తెలిపారు.

# బీద ప్రజలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నిజాంపేట (ఖేడ్), జూన్ 8 ప్రభాతవార్త:** బీద బడుగు వర్గాలకు ఆదుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పి. సంజీవరెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ నియోజకవర్గం బీబీపేట గ్రామానికి చెందిన జనార్ధన్‌రెడ్డి, నిజాంపేట మండలంలోని తుఖ్యానాయఖ్ తండాకు చెందిన మూడ్ జమిలిబాయి రైతుల గేదేలు విద్యుత్ షాక్‌తో మృతి చెందాయి. ఎమ్మెల్యే సంజీవరెడ్డి చేతుల మీదుగా నారాయణఖేడ్‌లో వీరికి విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీబీపేట సీనియర్ నాయకులు బండారియి సాయిలు, శివరెడ్డి, తుఖ్యానాయక్, తండా మాజీ ఉప సర్పంచ్ టిక్యానాయక్, రాంచందర్, మండలంలోని కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావుకు ఘన నివాళులు

**సిద్దిపేట రూరల్, జూన్ 8, ప్రభాతవార్త:** ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావు మృతి చెందడం బాధాకరమని టియుడబ్ల్యుఐజెయు జిల్లా అధ్యక్షులు కలకుంట్ల రంగాచారి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం రామోజీరావు మృతికి సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ రామోజీరావు పత్రికా రంగానికి ఎనలేని సేవలు చేశారని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో జర్నలిస్టులు రాజిరెడ్డి, రమణరావు, సత్యనారాయణరెడ్డి, అకుల పాండురంగం, తిప్పర్తి భాస్కరాచారి, అరుట్ల యాదవరెడ్డి, మజ్జు, సాజిద్, ఇంద్రసేనారెడ్డి, నరేష్, వెంకట్, గిరి, శ్రీనాథ్, రమణారెడ్డి, నగేష్, మహేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతి తెలుగు సమాజానికి తీరని లోటు

**-రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం కార్యనిర్వాహక అధ్యక్షుడు దేవి రవీందర్**

**గజ్వేల్, జూన్ 8 (ప్రభాతవార్త):** రామోజీరావు ఒక సాధారణ కుటుంబంలో పుట్టి అసాధారణ వ్యక్తిగా ఎదిగిన గొప్ప మహనీయుడని రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం కార్యనిర్వాహక అధ్యక్షుడు దేవి రవీందర్ పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రామోజీరావు మృతి బాధాకరమని అన్నారు. రామోజీరావు విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి తెలుగు ప్రజలకు ఎప్పటికప్పుడు సమాజంలో జరుగుతున్న సమస్యలను చేరవేసేవారన్నారు. మీడియా, పత్రిక రంగం అంటే ఒక పార్టీకి కొమ్ముకాసే విధంగా కాకుండా ప్రజల అవసరాల కోసం నిజాలను నిర్భయంగా రాస్తూ ఎన్ని ఆటుపోట్లు ఎదురైనప్పటికీ తన పత్రిక, మీడియా రంగంలో పనిచేస్తున్న వ్యక్తులకు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశకులుగా ఉంటూ నిబద్ధతతో పనిచేయాలని చెప్పేవారన్నారు. ఏదిఏమైనా రామోజీరావు మృతి తెలుగు సమాజానికి బాధాకరమన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన పబ్బా మహేశ్‌గుప్త

**నర్సాపూర్ జూన్ 8. ప్రభాతవార్త :** శివ్వంపేట మండల కేంద్రంలోని శివ్వంపేటకు చెందిన చింతకింది బిక్షపతి కాలు ఫ్రాక్చర్ కావడంతో వారి కుటుంబాన్ని శనివారం ప్రముఖ సంఘ సేవకులు, శివ్వంపేట జడ్‌పిటీసి పబ్బా మహేశ్‌గుప్త పరామర్శించారు. అదేవిదంగా వారి కుటుంబానికి ఆయన స్వంత నిధుల నుండి 10 వేల రూపాయిల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈసందర్భంగా పబ్బా మహేశ్‌గుప్త మాట్లాడుతూ శివ్వంపేట చింతకింది బిక్షపతి కుటుంభాన్ని ఎల్లవేళలా అన్నివిదాల ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్‌గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేశ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగల్ల లక్ష్మి నర్సయ్య, వార్డు సభ్యులు వంజరి కొండల్, బాసంపల్లి పోచాగౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాసంపల్లి రామాగౌడ్, చింతకిది రాజు, వంశీ. పిఎంజి యువసేన సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి ఎంపి ఈటల రాజెందర్‌ను కలిసిన మురళీయాదవ్



ఢిలీలో మల్కాజిగిరి ఎంపి ఈటల రాజెందర్‌ను కలిసిన మురళీయాదవ్ తదితరులు

**నర్సాపూర్ జూన్ 8. ప్రభాతవార్త :** మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజెందర్‌ను శనివారం డిల్లీలో మెదక్ జిల్లా నర్సాపూర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్, మెదక్ పార్లమెంట్ కో కన్వీనర్ శ్రీనివాస్, నర్సాపూర్ అసెంబ్లీ కో కన్వీనర్ సతీష్‌యాదవ్ లు మర్యా పూర్వకంగా ఆయనను కలిశారు. ఈమేరకు ఎంపిగా మల్కాజిగిరి స్థానం నుండి బారీ మెజార్టీతో విజయసాధించడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేస్తు శాలూవాలతో ఘనంగా సన్మానించారు. అదేవిదంగా డిల్లీలో ఉన్న మెదక్ ఎంపి రఘునందన్‌రావు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌ను, గోవా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌లను కూడ మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారికి కూడ శుభాకాంక్షలు తెలియజేశారు.

### చాకరి మెట్ల శ్రీసహకార ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



శివ్వంపేటలో చాకరి మెట్ల శ్రీసహకార ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

**నర్సాపూర్ జూన్ 8. ప్రభాతవార్త :** శివ్వంపేట మండలంలోని చిన్నగొట్టిముక్ల శివారులో వెలిసిన చాకరి మెట్ల శ్రీసహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం శ్రీఆంజనేయమస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈపూజా కార్యక్రమాలు ఆలయ ట్రస్ట్ చైర్మన్ ఆలయ ప్రదాన పూజారి ఆంజనేయశర్మ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈమేరకు ఉదయం స్వామికి పంచామృతాబిషేకం చందనలేపనం, అభిషేకాలు, అష్టోత్తర శతనామావళి తో పూజా కార్యక్రమాలు జరిగాయి. రంగురంగుల పూలతో పట్టు వస్త్రాలతో స్వామి వారిని అలంకరించి దూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వివిద ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు శ్రీ సహకార ఆంజనేయస్వామికి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను ఘనంగా నిర్వహించారు.

# రాజీ కుదుర్చుకోవడమే రాజమార్గం : జూనియర్ సివిల్ జడ్జి, న్యాయమూర్తి అనిత




నర్సాపూర్ కోర్టులో లోక్‌అతాలత్ కార్యక్రమంలో కేసులను పరిష్కరిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి ,న్యాయమూర్తి కె.అనిత తదితరులు

**నర్సాపూర్ జూన్ 8. ప్రభాతవార్త :** లోక్‌అదాలత్ ద్వార రాజీ చేయదగ్గ కేసుల్లో పట్టింపులకు పోకుండా ఇరువర్గాల వారు రాజీ కుదుర్చుకొని ప్రేమాబిమానాలతో కలిసి మెలిసి ఉండటమే రాజమార్గమని జూనియర్ సివిల్‌జడ్జి, చైర్మన్ మండల్‌లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్, న్యాయమూర్తి కె,అనిత అన్నారు. శనివారం నర్సాపూర్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ సౌజన్యంతో మండల్‌లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ అధ్వర్యంలో లోక్‌అదాలత్ కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా జూనియర్ సివిల్‌జడ్జి, చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్, న్యాయమూర్తి కె,అనిత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇరువనర్గాల వారు తగాదాలు పడి కేసులు నమోదైనందున కోర్టుల చుట్టుతిరుగుతూ తమ విలువైన కాలాన్ని వృధా చేసుకోకుండా లోక్‌అదాలత్ ద్వార రాజీ కుదుర్చుకొని కలిసిమెలిసి ఉండాలని ఆమె సూచించారు. భూతగాదాల్లో చాలా సంవత్సరాలుగా కోర్టులో కేసులు కొనసాగుతుండటం వల్ల తీర్పు కోసం ఎదురు చూపులు చూస్తు ఇబ్బందులు పడుతు సమయం వృదా చేసుకోకుండా ప్రేమానురాగాలతో ఇరువర్గాల వారు కక్షలు పట్టింపులు పక్కన పెట్టి సామరస్యంగా భూతగాదాల్లో సమస్యలు పరిష్కరించుకొని ఇరువర్గాల వారు ఒప్పుకొని జాతీయ లోక్‌అదాలత్ ద్వార అంతిమ తీర్పును ఇరువర్గాల వారు స్వీకరించి జాతీయ లోక్‌అదాలత్ ద్వార సంతృప్తిగా ఇరువర్గాల వారు అవార్డు కాపిని పొందవచ్చని అన్నారు. ప్రజలు బ్యాంక్‌ల్లో అప్పులు తీసుకునేటప్పుడు తప్పనిసరిగా ఇన్స్‌రెన్స్ చేయించుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు పట్టపరమైన సమస్యలు తలెత్తినప్పుడు న్యాయ సహాయం నిమిత్తం మండల్‌లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ను ఆశ్రయించి ఉచితంగా న్యాయ సలహాలను పొంద వచ్చునిసూచించారు. అనంతరం పలు రకాల కేసులను జాతీయ లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించడం జరిగింది. ఈకార్యక్రమంలోఅసిస్టెంట్ పబ్లిక్ ప్రాస్యుక్యూటర్ రాఘవుంద్ర, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ సత్యనారాయణ, లోక్‌అదాలత్ బెంచ్ మెంబర్ మధుశ్రీ, లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూపరాణి, బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ శ్రీధర్‌రెడ్డి , బార్‌అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, నర్సాపూర్‌సిఐ జాన్‌రెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్, ఎక్సైజ్ ఎస్ఐ రాఘవేందర్‌రావు, సీనియర్ న్యాయవాదులు అంజిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎ. శ్రీనివాస్, న్యాయవాదులు నాగరాజు, జాట్రోత్ రవి, సాయిరాం, ఏడిబి చీఫ్ మేనేజర్ సునీల్‌గాంధీ, ఎన్‌పిఎంఎస్‌బిఐ నిష్కల్, ఎస్‌బిఐ మేనేజర్ నర్సయ్య కౌడిపల్లి ఎస్‌బిఐ మహేశ్, నర్సాపూర్ ఎస్‌బిఐ రాజ్‌మోహన్, కోర్టు సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, లీగల్ సర్వీస్ సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్, కక్షిదారలు తదితరులు పాల్గొన్నారు.



జగదాంబ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి

## జగదాంబ ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, జూన్ 8 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మండల పరిధిలోని చల్లగిద్దా తండాలో గిరిజనుల ఆరాధ్య దైవమైన జగదాంబ అమ్మవారి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. శనివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి పాల్గొని జగదంబా ఆలయ వార్షికోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే సంజీవరెడ్డికి స్వాగతం పలుకుతూ శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేవుని సన్నిదిలో పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. దేవుని దృష్టిలో అందరూ సమానులేనని సేవాలాల్ మహారాజ్ సిద్దాంతాలను గిరిజనులు పాటిస్తూ ముందుకు సాగాలని అన్నారు. గిరిజనులు ఆధ్యాత్మిక చింతనలో నిత్యం అమ్మవారి కి పూజలు చేయడం ఆనందమన్నారు. ప్రతి మానవుడు ఉదయం నుంచి సాయంత్రం భక్తి మార్గంలో నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షురాలు కర్ర చాందీబాయి చౌహన్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, తండా వాసులు, తండా నాయక్ కారోబార్ బంజారా సేవాలాల్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కర్ర రమేష్‌చౌహన్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డి**

కొమురవెల్లి, జూన్ 8, ప్రభాతవార్త : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని అ పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని లెనిన్‌నగర్‌కు చెందిన యువకులు దాసరి బాబు, రాకం రాజు, దాసరి శ్రీకాంత్, వంశీ, రాము, మధు, కొమురవెల్లి గ్రామానికి చెందిన పబ్బోజు రాజు తదితరులు శనివారం బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిజెపిని మండలంలో మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అరుగ్యారెంటీల అమలు పేరుతో అధికారంలోకి వచ్చి మోసం చేస్తుందన్నారు. అరు నెలలలోపే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందన్నార. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తోకల ఉమారాణి, దండ్యాల లక్ష్మారెడ్డి, ఉమాసురేష్‌రెడ్డి, వంగ శివారెడ్డి, శ్రీనివాసచారి బూర్గోజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో కలిసి మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రియాంక

# రాజీయే రాజమార్గము

**-జాతీయ లోక్ అదాలత్‌లో 2064 కేసులు పరిష్కారం**

**-ప్రిన్సిపల్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రియాంక**

**గజ్వేల్ టౌన్, జూన్ 8 (ప్రభాతవార్త):** గజ్వేల్ కోర్టు ఆవరణలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగిన క్రిమినల్ కేసులు, బ్యాంక్ కేసులు అన్ని కలిపి దాదాపు 2064 కేసులు పరిష్కారం చేయడం జరిగిందని మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్, ప్రిన్సిపల్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీయే రాజమార్గమని, చిన్న చిన్న సమస్యలతో కక్షలు పెంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటువంటి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవడం మార్గమని, లోక్ అదాలత్ ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. లోక్ అదాలత్‌లో వెలువరించిన తీర్పు తుది తీర్పు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం పొంది సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు. క్షణికావేశంలో చిన్న తప్పులు చేసి అనవసరంగా భవిష్యత్తును పాడు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పని చేయడం వల్ల చిన్న చిన్న కేసులు సులభంగా పరిష్కరించవచ్చని చెప్పారు. పోలీసు, రవాణా, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ అధికారులు సహకరించడం ద్వారా అనేక కేసులు సులభంగా పరిష్కారమవుతాయని చెప్పారు. లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్.పాండరి, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింలు, మండల్ లీగల్ సర్వీస్ సిబ్బంది నరసింహాచారి, యామిని, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది, వివిధ బ్యాంక్‌ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా క్రిష్ణాగౌడ్



క్రిష్ణాగౌడ్‌కు నియమక పత్రం అందజేస్తున్న దృశ్యం

**రాయపోల్ జూన్8 ప్రభాతవార్త** సికింద్రబాద్‌లోని అల్వాల్‌లో శనివారం భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. భవన నిర్మాణశాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన చుంచనకోట క్రిష్ణాగౌడ్‌నుఎన్నుకున్నట్లు భవన నిర్మాణ శాఖ రాష్ట్ర అధ్యక్షులు బాలయ్య తెలిపారు. ఆనంతరం క్రిష్ణాగౌడకు నియమకపత్రం అందజేసారు. ఈ సందర్బంగా క్రిష్ణాగౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో భవన నిర్మాణ శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తనని నియమించినందుకురాష్ట్ర అధ్యక్షులు బాలయ్య గారికి కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక సంఘం అభివృద్ధి కోసం, కార్మికుల పక్షాన ఎల్లప్పుడు కృషి చేస్తానని క్రిష్ణాగౌడ్ తెలిపారు.



సండే మార్కెట్ పరిధిలో బస్తీ దర్శన్‌లో పాల్గొన్న కార్పోరేటర్ పుష్పనగేశ్

## సండే మార్కెట్ పరిధిలో బస్తా దర్శన్

**రామచంద్రాపురం, జూన్ 8, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్‌నగర్ కాలనీ సండే మార్కెట్ పరిధిలోని 6,7 బ్లాక్‌లలో శనివారం బస్తీదర్శన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ బస్తిలో గతంలో ఎప్పుడో వేసిన డ్రైనేజి పైప్‌లైన్ వల్ల, దూరంగా ఉన్న విద్యుత్ స్థంభాల వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని కాలనీ వాసులు తమ దృష్టికి తెచ్చారన్నారు. సమస్య పరిష్కారానికి జలమండలి అధికారులతో నూతన పైప్‌లైన్ కొరకు ప్రతిపాదనలు సిద్దం చేయిస్తానని, విద్యుత్ అధికారులతో చర్చించి నూతన విద్యుత్ స్థంభాలు, వీది దీపాలు వేయిస్తానని హామి చేసినట్లు కార్పోరేటర్ పుష్పనగేష్ వివరించారు. కార్యక్రమంలో బైకాన్ నవీన్ యాదవ్, బైకాన్ సాయిలు యాదవ్, ఆలూరి లక్ష్మి నారాయణ, లల్లూ, మహిళలు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహారీ గోడ నిర్మాణానికి కృషి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్**



ఖాజీపేట గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణంపై గ్రామస్తులతో మాట్లాడుతున్నకాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ తదవితరులు

**నర్సాపూర్ జూన్ 8. ప్రభాతవార్త :** నర్సాపూర్ మండల పరిధిలోని ఖాజీపేట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం లేక విధ్యార్థులు అనేక ఆవస్థలు పడుతున్నారు. ఈమేరకు శనివారం ఈ విషయాఆన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ స్పందించి ఆ గ్రామంలోని పాఠశాలను సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా వెంటనే ఈ పాఠశాల ప్రహకీ గోడ నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి ఈ ప్రహరీ గోడ నిర్మాణం చేపడతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల అబివృద్ధి పై ప్రత్యేక శ్రద్ద చూపిస్తుందని అన్నారు. ఈమేరకు ఖాజీపేట ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ లేనందున విద్యార్థులు ఇబ్బందులను గుర్తించిన ఆంజనేయులుగౌడ్ వెంటనే నిధులు మంజూరు చేయించిఈ ప్రహరీ గోడ నిర్మాణం చేపడతానని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ హామీ ఇచ్చారు. అదేవిదంగా ఖాజీపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ మండల ఓబిసి సెల్ అద్యక్షులు రెడ్డిపల్లి అశోక్‌గౌడ్, మండల ఎన్ఎస్‌యుఐ నాయకులు సునీల్‌యాదవ్, నాయకులు యాదగిరి గౌడ్, రామాగౌడ్, నర్సింలు, వీరేశ్ మల్లేష్, శ్యామ్, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్ష పదవి సురేశ్‌శెట్కార్‌కు ఇవ్వాలి

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్‌పాటిల్**

**మనూర్, జూన్ 8, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్ష పదవి సురేశ్‌కుమార్ శెట్కార్‌కు ఇవ్వాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్‌పాటిల్ అన్నారు. శనివారం స్థానిక విలేఖరులతో సుభాష్‌పాటిల్ మాట్లాడుతూ బిసి వర్గానికి చెందిన ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్ గతంలో డిసిసి అధ్యక్షులుగా, గతంలో శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులుగా చేసిన అనుభవం ఉందని గుర్తు చేశారు. పార్టీ పురోగతే లక్ష్యంగా తనకు వచ్చిన శాసన సభ టికెట్‌ను సైతం ఇతరులకు అందించిన మహనీయుడు సురేశ్‌కుమార్ శెట్కార్ అని గుర్తు చేశారు. టిపిసిసి అధ్యక్ష పదవి సురేశ్‌కుమార్ శెట్కార్‌కు కేటాయిస్తే రాష్ట్రంలో పార్టీ మరింతర పురుగమిస్తుందని సుభాష్‌పాటిల్ అన్నారు.

## డవ్వూర్‌లో ఘనంగా ముగిసిన సప్తహా

**మనూర్, జూన్ 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని డవ్వూర్ గ్రామంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న సప్తహా కార్యక్రమాలు శనివారంలో ఘనంగా ముగిసాయి. సప్తహా ముగింపును పురష్కరించుకుని అంబాదాస్ మహారాజ్ పాల్గొని భక్తులకు ప్రవచనాలు అందచేశారు. భక్తి మార్గంలో ప్రతి వ్యక్తి పయనించాలని, భక్తితోనే ముక్తి తధ్యమన్నారు. ముంగిపు సప్తహా కార్యక్రమానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు (అన్నదానం) చేశారు. ముగింపు కార్యక్రమంలో గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



డవ్వూర్‌లో సప్తహా ముగింపు సందర్బంగా అంబాదాస్ మహారాజ్‌ను సన్మానిస్తున్న భక్తులు

# ఐవిఎఫ్ సేవలు మరింత విస్తృతం చేస్తాం

**-వైశ్య ఫెడరేషన్ ఏర్పాటుచేసిన రేవంత్‌రెడ్డికి రుణపడి ఉంటాం**
**-పేద వైశ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు తనవంతు కృషి చేస్తా**
**-ఐవిఎఫ్ జాతీయ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త**

**గజ్వేల్, జూన్ 8 (ప్రభాతవార్త):** ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో సేవలను మరింత విస్తృతం చేస్తుండగా, దేశ విదేశాల్లో తమ శాఖల ద్వారా పేదలకు ఆర్థికంగా ఆదుకుంటున్నట్లు ఐవిఎఫ్ జాతీయ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని వైష్ణవి గార్డెన్‌లో ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా నూతన కార్యకర్గ ప్రమాణస్వీకారాన్ని జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐవిఎఫ్ జాతీయ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త, ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిలు పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యులను ఆర్థికంగా ఆదుకోవడం కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేశారని, కార్పోరేషన్ ఏర్పాటు చేసినందుకు ఆర్యవైశ్యులు అంతా రేవంత్‌రెడ్డికి రుణపడి ఉంటామన్నారు. అలాగే గజ్వేల్ పట్టణంలో ఆర్యవైశ్యులకు రూ.3 కోట్లతో కమ్యూనిటీ హాల్, రూ.2 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేసినందుకు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, మాజీ మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఐవిఎఫ్ ద్వారా 26 రాష్ట్రాల్లో 500 మందికి పైగా ఉన్నత విద్య కోసం ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. రాష్ట్రంలో సైతం 40 మంది ఆర్యవైశ్య విద్యార్థులను ఆదుకున్నట్లు తెలిపారు. అమెరికాకు వెళ్ళే ఆర్యవైశ్య విద్యార్థులకు అక్కడి ఐవిఎఫ్ ఎన్ఆర్ఐ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని, ప్రపంచ దేశాల్లో ఉన్నతంగా జీవిస్తున్న ఆర్యవైశ్యులు గ్రామీణ ప్రాంతంలోని పేద వైశ్యులకు సహకారం అందించాలని కోరారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఐవిఎఫ్ జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఐవిఎఫ్ జిల్లా యువజన శాఖ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్ పేర్కొన్నారు. ఐవిఎఫ్‌ను ఉప్పల శ్రీనివాస్‌గుప్త ఆధ్వర్యంలో మరింత బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డిని, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డిలను గజమాలతో సన్మానించారు. అలాగే పేద వైశ్యులకు 10 మందికి కుట్టు మిషన్లు, 20 క్వింటాళ్ళ బియ్యం ఉప్పల శ్రీనివాస్‌గుప్త అందజేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్‌గుప్త, మహిళా అధ్యక్షురాలు స్వప్న, గజ్వేల్ శాఖ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్‌గుప్త, యువజన విభాగం అధ్యక్షుడు కొమురవెల్లి శ్రావణ్‌గుప్త, మున్సిపల్ కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, అత్తెల్లి శ్రీనివాస్, కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, కాటన్ అండ్ గ్రీన్ మర్చంట్స్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్త, వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్‌గుప్త, ఐఎంఏ గజ్వేల్ శాఖ అధ్యక్షుడు డాక్టర్ లింగం, రాష్ట్ర నాయకులు కొడిప్యాక నారాయణగుప్త, నంగునూరి సత్యనారాయణ, తోట బిక్షపతి, గోలి సంతోష్ పాల్గొన్నారు.



ఐవిఎఫ్ లోగో ఆవిష్కరిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్త, డాక్టర్ యాదవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజమౌళి

# మాంజీర పైఫ్‌లైన్ లీకేజికి మరమ్మతులు కరువు

**ఫిర్యాదు చేసిన పట్టించుకొని అధికారులు**

**హత్నూర జూన్ 8,ప్రభాతవార్త:** హత్నూర మండంలోని బోర్పట్ల గ్రామశివారులోని మాంజీర ఫిల్టర్‌బెడ్‌కు నీటిని సరఫరా చేసే, ఫైప్‌లైన్ లీకేజిఅయి రోజుల గడుస్తున్నా సంబందిత అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామశిరులోని పంటపొలలకు వెళ్ళేరహదారి పక్కనుండి పైప్‌లైన్ ఉందని, దానినుండి నీరు లికేజిఅవుతుండటంవల్ల రహదారిపై నుండి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని అన్నారు. ఈ విషయాన్ని సంబందిత అధికారులకు తెలిపిన, ఇప్పటికి పట్టించుకోవడంలేదని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైె సంబందిత ఉన్నాతాదికారులు తగిన చర్యలు తీసుకోని లికేజిమరమ్మత్తులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



బోర్పట్ల సమీపంలో లీకేజి అవుతున్న పైప్‌లైన్

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR ERRAGADDA, AT HYDERABAD (SOUTH)**
**ABR.CF.No: 121 OF 2024**
**BETWEEN:**
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, (formerly known as Margadarsi Chit Fund Limited), MEHDIPATNAM BRANCH, represented by its Foreman/ Branch Manager.
**... DISPUTANT**
**AND**
MR.BODI SRINIVAS & OTHERS
**...OPPONENTS**
TO,
OPP NO.2:-MR.DARJI SRINIVAS S/O D.MURALIDHAR, DOB:02.11.1976, 0CC: PROPRIETOR, M/S:SREE BALAJI PLASTIC AND MILK PARLOUR, #4-127, ASHOK MANSION, MARKET ROAD, PATANCHERU, SANGAREDDY DISTRICT-502319. R/O H.NO:2-127, RAGHAVENDRA STREET, NEAR MUNICIPAL OFFICE, PATANCHERU, SANGAREDDY DISTRICT-502319.
OPP NO.3:-MR.GOLLA ANIL KUMAR YADAV, S/O G.VITTAL, DOB:27.09.1994, WJAS: SENIOR OFFICER, EMP CODE: 10014199, M/S ALIGN RETAIL TRADERS PRIVATE LIMITED, D-MART, PLOT NO.11 TO 15, SURVEY NO.860 & 861, IDA PHASE-4, PATANCHERU, SANGAREDDY DISTRICT-502319. R/O H.N0.7-247J P COLONY, ROAD NO.3, PATANCHERU, SANGAREDDY DISTRÍCT-502319.
OPP NO.7:- MRS.GOLLA MANEMMA W/O G.VITTAL DOB:01.01.1975, OCC:JOINT PROPERTY HOLDER, PROPERTY ADD: FLAT NO.106, 1ST FLOOR, PLOT NO.177, SY NO.203, ERA MOON LAKE, INDRESHAM VILLEGE, PATANCHERU MANDAL, SANGAREDDY DISTRICT-502319. R/O H.NO.7-247, J P COLONY, ROAD NO.3, PATANCHERU, SANGAREDDY DISTRICT-502319.
Please take notice that the above Dispute is filed against you for recovery of Rs.2,48,508/-(Two Lakhs Forty Eight Thousand Five Hundred and Eight Rupees only) and the same is posted to 25-06-2024 for your appearance before the Office of Deputy Registrar of Chits/ Arbitrator Erragadda, at Hyderabad (South) at 03.00 P.M. If you fail to attend the office of Deputy Registrar of chits JArbitrator on that day the matter will be heard and decided exparte.
**//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //**
**Sd/-FOREMAN /BRANCH MANAGER FOR DISPUTANT COMPANY**

## ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం : తహసీల్దార్

### ఈ నెల 10వ తేదీ నుంచి ప్రజావాణి షురూ

**శామీర్‌పేట, జూన్ 8, ప్రభాతవార్త** ఈ నెల 10వ తేదీ నుంచి శామీర్‌పేట మండల కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని, సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నట్లు శామీర్‌పేట మండల తహసీల్దార్ యాదగిరిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం 10గంటలకు మండల కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంను ప్రారంభిస్తున్నట్లు, ఇక ప్రతి సోమవారం ప్రజావాణి, మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు జరుగనున్నట్లు తెలిపారు. మండల స్థాయి అధికారులు అందరు తప్పనిసరిగా పాల్గొనాలని తహసీల్దార్ పర్యవేక్షణలో జరుగుతుందని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలో జరిగే ప్రజావాణిలో ధరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. ధరఖాస్తులతో, వినతులతో, ఫిర్యాదులతో ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి రానున్నందున అధికారులు తప్పనిసరిగా సకాలంలో పాల్గొనాలని తహసీల్దార్ యాదగిరిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎన్‌సిసి క్యాంపులో వ్యక్తిత్వ వికాస తరగతులు



**గజ్వేల్, జూన్ 8 (ప్రభాతవార్త):** గజ్వేల్ బాలుర విద్యా సముదాయంలో సంగారెడ్డి బెటాలియన్ కల్నల్ రాజాదత్త ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ శిబిరంలో ఐదవ రోజు యోగా, కవాతు నిర్వహించడం జరిగింది. సంగారెడ్డి బెటాలియన్ మాజీ ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రాజాదత్త వక్తగా కాడేట్లకు వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు క్యాంపు కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ జి.మధుసూదన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా కల్నల్ రాజాదత్త మాట్లాడుతూ స్ట్రెస్ మేనేజ్మెంట్, టైమ్ మేనేజ్మెంట్ ఇంటర్వ్యూలను ఎదుర్కొనే విధానం, స్టేజ్ ఫియర్ మరియు ఆర్మీ ఆఫీసర్ ఉత్తీర్ణత పరీక్ష అయిన సర్వీస్ సెలక్షన్ బోర్డు నందు ఎంపికకు కావలసిన మెలకులను వివరించారు. అదేవిధంగా ఫైరింగ్, సాములేటర్ ఫైరింగ్‌లో దాదాపు 200 మంది కాడేట్లు పాల్గొన్నట్లు ఎన్‌సిసి అధికారి అజయ్‌కుమార్ తెలిపారు.

## మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన ఉప్పల వెంకటేష్



**తలకొండపల్లి,జూన్ 8, ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుట్ల చంద్రశేఖరరావును ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో శనివారం కల్వకుర్తి నియోజకవర్గం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మరియు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌గారు కేసిఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ఉప్పల వెంకటేష్‌తో కల్వకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి బిఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని బలప రుస్తూ కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని ప్రతిపక్షాల కుట్రలను ఎప్ప టికప్పుడు ఎండగడుతూ సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కేసిఆర్ సూచించినట్లు ఉప్పల వెంకటేష్ తెలియ జేయడం జరిగింది.



పురస్కారాలను అందజేస్తున్న సాహిత్య వేదిక ప్రతినిధులు

## ఘనంగా అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక వార్షికోత్సవం

**తాండూరు, జూన్ 8, ప్రభాతవార్త :** తాండూరు పట్టణంలో అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా బి.పి నర్సింహులు గుప్తా, ముఖ్య అతిథిగా తెలంగాణ సాహిత్య అకాడమి కార్యదర్శి డా నామోజు బాలాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనేక సాహిత్య ప్రక్రియల్లో అభినివేశం ఉన్న వారు తెలంగాణలో ఉన్నారని అన్నారు. నేటి కాలంలో మానవుల మద్య సున్నితమైన మానవ సంబంధాలు లోపిస్తున్నాయన్నారు. ప్రస్తుతం చిన్నారులు తెలుగు చదివే పరిస్థితుల్లో లేరని, వారి కోసం బాలసాహిత్యం ప్రయత్నం చేయాలని కోరారు. వెనుకబడిన ప్రాంతాల్లో ఉన్న కవులను, రచయితలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లాకు చెందిన 81మంది కవులు రచించిన పద్యాలు, గేయాలు, మణిపూసల రచన కవితలతో కూడిన అనంత సంకలన గ్రంథం, ప్రముఖ కవి రచించిన ప్రకృతి పరిమళం అనే మణిపూసల కావ్యాన్ని ఆవిష్కరించారు. శతావ ధాని డా. మలుగ అంజయ్య, రంగస్థల నటుడు మాలెల అంజిలయ్య గౌడ్‌లకు జీవన సాఫల్య పుస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు ఉస్మానియా విశ్వ విద్యాలయ పూర్వాచారులు డా. బాగయ్య, డా. తూర్పు మల్లారెడ్డి, డా. చంద్ర ప్రకాష్ రెడ్డి, సీనీ దర్శ కులు ఆర. నర్సింగ్‌రావు, తుల్జారాంసింగ్, కాగ్నా కళా సమితి అధ్యక్షులు పటేల్ శివకుమార్, అనంత సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు రాఘవేంద్రాచార్యులు, ఉపాధ్యక్షులు వడిచర్ల సత్యం, వివిద ప్రాంతాల కవులు, రచయితలు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10నుంచి కలెక్టరేట్‌లో ప్రజావాణి షురూ

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 8, ప్రభాతవార్త**

ఈ నెల 10వ తేదీ నుంచి మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం ఇక ప్రతి సోమవారం యధావిధిగ జరుగుతుందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. శనివారం ఆయన పేర్కొంటూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉండటంతో ప్రజావాణి కార్యక్రమాన్ని గత కొన్ని నెలల నుంచి తాత్కాలికంగ వాయిదా వేయటం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగ తిరిగి సోమవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణిలో వినతులు, ఫిర్యాదులు, ధరఖాస్తులు చేసుకోవటానికి ప్రజలు రావటం జరుగుతుంది. ఇక జిల్లా స్థాయి అధికారులు అందరు కూడ ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కానున్నారు.

## ఉపాధ్యాయుల సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్తా

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఎమ్మెల్యేతో తమ సమస్యలను వివరిస్తున్న ఉపాధ్యాయులు

**షాద్‌నగర్, జూన్ 8, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా రంగారెడ్డి జిల్లాకు మినహాయింపు ఇవ్వడం పట్ల స్థానిక ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కలుసుకొని తమ ఆవేదనను తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులంతా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారితో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... గత ప్రభుత్వ పాలనలో ఉపాధ్యాయుల బదిలీలో చాలా తప్పులు జరిగాయని, ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో సీనియర్, జూనియర్ అని చూడకుండా ఇష్టానుసారంగా పోస్టింగులు ఇవ్వడంతోనే ఈ సమస్యలు వచ్చాయని అన్నారు. ఈ విష యాన్ని సహితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తా మని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**పూడూరు, జూన్ 8, ప్రభాతవార్త :** కలహాల కాపురంతో జీవితంపై విరక్తి చెంది ఓవ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్‌జిల్లా పూడూరు గ్రామంలో చోటుచేసుకుంది. చెన్‌గోముల్ ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి కథనం ప్రకారం పూడూరు మండలకేంద్రానికి చెందిన పిరంగి మహేష్ (24)అనే వ్యక్తి గ్రామంలో వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నాడు. అయితే గతకొంత కాలంగా కుటుంబ సభ్యులతో తరచూ మహేష్ గొడవపడు తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరులేని సమయంలో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు మహేష్ తండ్రి పిరంగి కాశయ్య పిర్యాదుమేరకు చెన్‌గోముల్ పోలీసులు శనివారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎత్తిపోతలతో కొడంగల్‌కు మహర్దశ

- నారాయణపేట్-కొడంగల్
- ఎత్తిపోతల పథకంపై సిఎం రివ్యూ
- పథకం వ్యయాన్ని రెట్టింపు చేసిన ప్రభుత్వం
- పసిడి పంటలతో కళకళలాడనున్న కొడంగల్
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతాంగం

**కొడంగల్,జూన్ 8ప్రభాతవార్త** అన్నిరంగాల్లో వెనుకబాటుకు గురవుతూ ఎలాంటి సాగునీటి వసతి లేక వర్షాభావంపైనే ఆధా రపడిన కొడంగల్ నియోజకవర్గానికి నారాయణపేట్-కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా మహర్దశ రానుంది. ఉమ్మడి రాష్ట్రంతో పాటు పోరాటాలతో సాధించుకున్న తెలంగాణాలోను కొడంగల్ నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైంది. కర్నాటక రాష్ట్ర సరిహద్దులో విసిరేసిన విస్తార్లా పాలకుల కక్ష్య సాధింపు చర్యలతో ఈ ప్రాంతం అభివృద్ధికి అమడ దూరంలో ఉంది.గతంలో ఎప్పుడో ఇక్కడినుంచి ప్రాతినిత్యం వహించిన ఎమ్మెల్యే అచ్యుతారెడ్డి మంత్రి కావడంతో కరెంటు తదితర అభివృద్ధి పనులు కాస్తా ఇప్పటికి కనిపిస్తున్నా అనంతరం కొడంగల్‌కకు ఎలాంటి మంత్రిపదవి దక్కకపోవడంతో కొడంగల్ అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైంది.ప్రస్తుతం కొడంగల్ నుంచి ప్రాతినిత్యం వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడంతో కొడంగల్‌కు మంచిరోజులు వచ్చాయని చెప్పవచ్చు.ఆరు నెలల క్రితమే కొడంగల్ నియోజకవర్గ అబివృద్ధికి గాను కడా అధికారిని నియమించి తనదైన శైలిలో అభివృద్ధికి బాటలు వేస్తున్నారు.నాలుగు నెలల క్రితం నారాయణపేట్-కొడంగల్ ఎత్తిపోతల పథకంతో పాటు వివిధ అభివృద్ధి పనులకు గాను రూ.5వేల కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.తదనంతరం పార్లమెంట్ ఎన్నికల కోడ్ రావడంతో అభివృద్ధి పనులు ముందుకు సాగలేదు.ప్రస్తుతం ఎన్నికల కోడ్ ముగియడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చోరవతీసుకొని శుభవార్త చెప్పారు. ఈ ప్రాంతంలో రైతుల దశ దిశ మారే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ప్రకటించారు.నారాయణపేట్-కొడంగల్ ఎత్తిపోతల పథకం సామర్ధ్యాన్ని పెంచుతు 2.1టీఎంసీల నుంచి 4.022 టీఎంసీల నీటినిల్వను పెంచేందుకు వీలుగా చెర్వు లను అభివృద్ధి చేయనున్నారు.ఇందుకుగాను ప్రాజెక్టు అం చనా వ్యయాన్ని రూ.2945 కోట్ల నుంచి రూ.4350 కోట్లకు పెంచారు.ప్రాజెక్టు రెండు దశల్లో పనులను పూర్తి చేసి లక్షా ఎకరాలకు సాగునీరు అందిస్తు నారాయణపేట్ జిల్లాకు తాగునీటిని అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.సాగు తాగునీటి అవసరాలను తీర్చేలా పథకం పనులకు రూపకల్పన చేసినట్లు తెలుస్తుంది.పథకం లైడార్ సర్వే నిమిత్తం ఇదివరకే హెలిక్యాప్టర్ ద్వారా సర్వే పూర్తి చేశారు. సర్వే పనులకు గాను ప్రభుత్వం రూ.18కోట్లు మంజూరీ చేయడం జరిగింది.గతంలో ఉమ్మడి రాష్ట్రంలోనే ఎమ్మెల్యేగా కొనసాగుతున్న సమయంలోనే రేవంత్‌రెడ్డి ఈ పథకంను మంజూరీ చేయించినా బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కన పెట్టింది. ప్రస్తుతం కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాటు కొడంగల్‌నుంచే ప్రాతినిత్యం వహిస్తున్న రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో నారాయణపేట్-కొడంగల్ ఎత్తిపోతల పథకానికి జీఓ 69కి జీవం పోస్తు పథకానికి పరిపాలన అనుమతులు ఇచ్చారు.పథకం ద్వారా కొడంగల్,మక్తల్,నారాయణపేట్ నియెజకవర్గాల్లో లక్షా ఎకరాలకు సాగునీరు,నారాయణపేట్‌కు తాగునీరు అందించాలనే సదుద్దేశ్యంతో ఈ పథకాన్ని రూపకల్పన చేశారు.ఈ పథకం ద్వారా మక్తల్ నియోజకకవర్గంలో 25,786 ఎకరాలు, నారాయణపేట్ నియోజకవర్గంలో 20,472 ఎకరాలు, కొడంగల్ నియోజకవర్గంలో 53,745 ఎకరాలకు సాగునీరు అందనుంది.రెండు దశలో పనులు పూర్తి చేసేం దుకు ప్రణాళికలు సిద్దం చేసినట్లు సమాచారం. నారా యణపేట్- కొడంగల్ ఎత్తిపోతల పథక ద్వారా కొడంగల్ నియోజకవర్గానికి సాగునీరు అందించేందుకు సీఎం రేవం త్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించడం పట్ల కొడంగల్ దశ మారనుందిని నియోజకవర్గ రైతులు,ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

# ఎన్నికల కోడ్ ముగియడంతో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై అధికారుల దృష్టి


### ఇక క్షేత్రస్థాయి పర్యటనలకు జిల్లా స్థాయి అధికారులు




మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ భవన సముదాయం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 8, ప్రభాతవార్త**

పార్లమెంట్ ఎన్నికలు ముగియటంతో పాటు ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎన్నికల కోడ్) ముగిసినందున ఇక అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై (ప్రజా పాలనపై) జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టిని సారించనున్నారు. ఏప్రిల్ నెలలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో ఎన్నికల కోడ్ అమలులోకి రావటం జరిగింది. గత మే 13వ తేదీన మల్కాజ్‌గిరి లోకసభ (పార్లమెంట్) ఎన్నికలు జరగటం, ఈ నెల 4వ తేదీన ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) జరిగిన సంగతి తెలిసిందే. మల్కాజ్‌గిరి నూతన ఎంపిగా ఈటల రాజేందర్ (బిజెపి) భారీ మెజార్టీతో గెలుపొందిన సంగతి విధితమే. మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ కూడ మల్కాజ్‌గిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగ వ్యవరించటంతో ఎక్కువగా ఎన్నికల నిర్వాహణపైనే దృష్టిని సారించటం జరిగింది. కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని ఎన్నికల కోడ్‌తో కూడ తాత్కాలికంగ వాయిదా వేసిన సంగతి తెలిసిందే. జిల్లా స్థాయి అధికారులు కూడ ఎన్నికల నిర్వాహణలో విధులు నిర్వహించటం జరిగింది. ప్రభుత్వం చేపట్టె అభివృద్ధి పనులు రెండు నెలల నుంచి ఎన్నికల కోడ్‌తో పెండింగ్‌లో పడటం జరిగింది. ఇక ఎన్నికల కోడ్ ముగిసినందున రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలపై ప్రజల విన్నపాల మేరకు ప్రతి చర్యలు తీసుకోనున్నారు. ప్రజలు కూడ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందటానికి ధరఖాస్తులు చేసుకోవటానికి ప్రజలు ఎదురుచూస్తున్నారు. 200యూనిట్స్ ఉచిత విద్యుత్ పొందటానికి రాని వారు ధరఖాస్తులు చేసుకోవటానికి ఎదురుచూస్తున్నారు. అదే విధంగ 500రూపాయలకే గ్యాస్ సిలిండర్ పొందటానికి కూడ పలువురు ధరఖాస్తులు చేసుకోవటానికి రాని వారు ఎదురుచూడటం జరుగుతుందని ప్రభుత్వం మళ్లీ ధరఖాస్తుల స్వీకరణకు, చేసిన ధరఖాస్తులలో సవరణలకు అవకాశం ఇవ్వాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గ్రామాలలో, మున్సిపాల్టీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి ఇక అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇక ప్రభుత్వం కూడ ప్రభుత్వ పాఠశాలలు అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి కొరకు సమస్యల పరిష్కారం కొరకు చర్యలు తీసుకోవటానికి అధికారులు ఇక శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులతో పాటు విద్యార్థులకు యూనిఫామ్స్ అందించటానికి సంబంధిత అధికారులు కూడ చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగ రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మున్సిపల్, విద్య, వైద్య, ఆరోగ్యం, వ్యవసాయం, విద్యుత్, ఆర్‌అండ్‌బి, ఇరిగేషన్, డిఆర్‌డిఏ, పలు శాఖల సంబంధిత అధికారులు, సంక్షేమ శాఖలకు సంబంధించి అధికారులు కూడ క్షేత్రపర్యటనలు చేసి పరిశీలించి సమీక్షలు చేసి అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలుపై దృష్టిని సారించనున్నారు. జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్లు అభిషేక్ ఆగస్త్య, విజయేందర్‌రెడ్డిల పర్యవేక్షణలు కూడ జిల్లాలో కొనసాగనున్నాయని చెప్పవచ్చు. వర్షాకాలం ఆరంభం అవుతున్నందున గ్రామపంచాయతీల, మున్సిపాల్టీల, ఆరోగ్యశాఖ అధికారుల పనితీరుపై సమీక్షలు జరగనున్నాయని చెప్పవచ్చు. అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు పూర్తి కావటంతో తెలిసిందే. ఇక గ్రామపంచాయతీలకు సర్పంచు,వార్డుసభ్యుల ఐదేళ్ల పదవీకాలం ఫిబ్రవరి 1వ తేదీతో ముగిసినందున ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించటానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది. మరో నెలలోపే జూలై 4వ తేదీ వరకు ఎంపిటిసి,ఎంపిపి,జడ్పీటిసి,జడ్పీచైర్మన్ పదవులకు కూడ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆ ఎన్నికల నిర్వాహణకు ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నందున ఎపుడు నిర్వహించేది సందిగ్ధంగ ఉందని చెప్పవచ్చు. ఇక ప్రస్తుతం అధికార యంత్రాంగం మాత్రం అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై దృష్టి సారించనుందని చెప్పవచ్చు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ప్రహ్లాదరావు పాల్గొన్న రైతులు

## రైతులు లాభాలను తెచ్చిపెట్టే పంటలు వేసుకోవాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాదరావు
### అసిస్టెంట్ డైరెక్టర్ సెరికల్చర్ మల్లికార్జున్
### ఉద్యాన శాఖ అధికారి వైజయంతి కళ్యాణ్

**కుల్కచర్ల,జూన్ 8, ప్రభాతవార్త** ఆయిల్‌ఫామ్ పంట సాగుపై అపోహలు వద్దని వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పంట ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చుని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద రావు అసిస్టెంట్ డైరెక్టర్ సెరికల్చర్ మల్లికార్జున్, ఉద్యాన శాఖ అధికారి వైజ యంతి కళ్యాణ్, భరత్ రంగానాయకులు రైతులకు సూచించారు. శనివారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల కేంద్రంలోని వివేకానంద జూనియర్ కళాశాల ఆవరణలో రైతులకు ఆయిల్‌ఫామ్ పంటపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయిల్‌ఫామ్ పంటసాగులో పాటిం చవలసిన పద్ధతులు పంట యొక్క వివరాలను సబ్జెక్టు ఎక్స్‌పర్ట్ వైఎస్ రంగనా యకులు రైతులకు వివరించారు. నీటి వసతులున్న వ్యవసాయ క్షేత్రాల్లో ఆయి ల్‌ఫామ్ తోటలు సాగుచేస్తే రైతులు ఎక్కువ లాభాలు పొందవచ్చని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో కలెక్టర్ ప్రోత్సాహంతో కొత్తగా ఆయిల్‌ఫామ్ పంట సాగుకు అనువైన జిల్లాగా వికారాబాద్ గుర్తింపు పొందిందని ఈ పంట పండిస్తున్న రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఇప్పటికవరకు ఆయా ప్రాంతాల్లోని రైతులు 1700 ఎకరాలు ఆయిల్‌ఫామ్ పంట పండిస్తున్నారని తెలిపారు. అనంతరం రైతుల సందేహాల న్నింటికి సమాధానాలు తెలిపి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు ఉద్యాన శాఖ అధికారులు వ్యవ సాయ ఖాఖ అధికారులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న గెలుపుతో నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తాం

### డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు



కడ్తాల్‌లో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కడ్తాల్, జూన్ 08 ప్రభాతవార్త :** నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుతో కడ్తాల్ మండల కేంద్రంలో కడ్తాల్ మండల అధ్యక్షుడు బిచ్యానాయక్ ఆధ్వర్యంలో టపాకాయలు పేలుస్తూ సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి అధికార ప్రతినిధి ఎంపిటిసి ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, మండల అధ్యక్షుడు బిచ్యానాయక్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్న గెలవడంతో నిరుద్యోగుల సమస్యలన్ని పరిష్కారం అవుతాయని తెలిపారు. ప్రతి పట్టభద్రుడు ఆలోచించి ఓట్ల రూపంలో ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేశారన్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల కోసం చట్టసభలో తీన్మార్ మల్లన్న గళం విప్పుతారని అన్నారు. తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించిన నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రులందరికి, ఉపాధ్యాయులందరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు జాంగీర్‌బాబా, సీనియర్ నాయకులు సేవాదళ్ లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు మల్లేష్‌గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అశోక్, టౌన్ ర్కింగ్ అధ్యక్షుడు రాంచందర్‌నాయక్, నాయకులు భాస్కర్‌రెడ్డి, జాంగీర్ అలీ, సత్యం యాదవ్, మల్లయ్య, క్యామ శేఖర్, శంకర్, బాలరాజు, జగన్, చెన్నయ్య, రామ్, గుదరాములు, శ్రీశైలం, క్యామ రాజేష్, టౌన్ యూత్ అధ్యక్షులు భానుకిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఇమ్రాన్ బాబా, బోసు రవి, శ్రీకాంత్, విజయ్, రామకృష్ణ, రంగా, లక్ష్మణ్, మహేష్, శ్రీను, చందు పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజ మార్గంగా కేసులు పరిష్కరించుకోవాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్‌రెడ్డి



లోక్ అధాలత్‌లో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తిశ్రీనివాస్‌రెడ్డి

**వికారాబాద్,జూన్ 8, ప్రభాతవార్త:** రాజీ మార్గమే రాజ మార్గంగా జాతీయ లోకదాలత్‌లో కేసులు పరిష్కరించుకున్నట్లైతే కక్షిదారుల సమయం..కోర్టు సమయం వృధా కాకుండా ఉంటుందని వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీమార్గాన్ని ఎంచుకున్న కక్షిదారులకు సంబంధించిన కేసులను సత్వరమే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లాలో లోక్ అదాలత్ ద్వారా మొత్తం 2652 కేసులు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. వికారాబాద్ కోర్టు పరిధిలో 6,366 కేసులు, పరిగి లో 461 కేసులు, తాండూరు లో 1,216 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. కక్షిదారులు రాజీమార్గాన్ని ఎంచుకోకపోతే..కోర్టులలో కేసులు పెరుకపోవడము జరుగుతుందన్నారు. కొన్ని సంవత్సరాలుగా కోర్టులలో కొనసాగి ఆ తరువాత పై కోర్టులకు అప్పీళ్లు వెళ్ళడం వల్ల కేసులసంఖ్య పెరుగుతూ ఉంటుందని పేర్కొన్నారు. ఒక్కొక్క కేసు పది సంవత్సరాలు నడుస్తుందని దీంతో విలువైన సమయం వృధా అవుతుందని పేర్కొన్నారు. రాజీ కి ఆమోదయోగ్యమైన కేసులను రాజీ చేసుకునే విదంగా ఈ జాతీయ లోకదాలత్ ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒక్కసారి నిర్వహించే లోక్ అధాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ లోక్ అధాలత్‌లో వాహన ప్రమాదాల కేసులు. డ్రంకన్ డ్రైవ్ కేసులు, భూమితగాదాల కేసులు, భార్యాభర్తల కేసులు, చిన్న చిన్న కొట్లాట కేసులు, బ్యాంక్ అప్పుల కేసులు పరిష్కరించనున్నట్లు తెలిపారు. బ్యాంకులలో తీసుకున్న అప్పు వడ్డీతో పేరుకుపోయినట్లైతే..వడ్డీ తొలగించి అసలు మాత్రమే కట్టించుకునే వెసులుబాటు లోకదాలత్ లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఛెక్ బౌన్స్ కేసులు, ప్రిలిటీగేషన్ కేసులు రాజీ పడే అవకాశముంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి చంద్రకిషోర్, సీనియర్ సివిల్ జడ్జీ, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సెక్రెటరీ డిబి శీతల్, అదనపు న్యాయమూర్తి శ్రుతి దూత, జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సిహెచ్.వెంకటేష్, ఉపాధ్యక్షులు సయ్యద్ కయ్యుమ్, పీపీ లు రాజేశ్వర్, అన్వేష్ సింగ్, సమీనబేగం తదితరులు పాలుగొన్నారు.

## కొడంగల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : తిరుపతిరెడ్డి

**కొడంగల్,జూన్ 8ప్రభాతవార్త** కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తు రాష్ట్రంలోనే కొడంగల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు,కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు.శనివారం నియోజకర్గంలోని కొడంగల్,బొంరాస్‌పేట్,దుద్యాల,దౌల్తాబాద్ మండలాల్లో పెద్ద ఎత్తున బీటీ రోడ్ల పనులకు భూమిపూజ నిర్వహించి అభివృద్ధి పనులను ప్రారంబించారు.కొడంగల్ మండలంలోని అంగడిరైచూర్ నుంచి టేకుల్‌కోడ్ రుద్రారం వరకు రూ.15కోట్లు,రావులపల్లి నుంచి మద్దూర్‌కు రూ.40కోట్లు,పర్సాపూర్ నుంచి పాతకొడంగల్ తండాకు రూ.11కోట్లు, హస్నాబాద్ నుంచి నీటూర్ వరకు రూ.28కోట్లు,హస్నాబాద్ నుంచి పల్గురాళ్ళతండా,కుదురుమళ్ళ నుంచి దుద్యాల నుంచి లింగంపల్లి తదితర రోడ్లు పనులను ప్రారంబించారు.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతు కొడంగల్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని,అందులో భాగంగానే ఇదివరకే వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని గుర్తు చేశారు.రోడ్ల అభివృద్ధితో పాటు విద్య,వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.కోస్గీలో ఇంజనీరింగ్ కళాశాల,మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల,కొడంగల్‌లో మెడికల్ కళాశాల,నర్సింగ్ కళాశాల, బొంరాస్‌పేట్,దౌల్తాబాద్ మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మంజూరీ చేయడం జరిగిందని గుర్తు చేశారు.మరోపక్క కొడంగల్ నియోజకవర్గానికి సాగునీరు అందించేందుకు గాను 69జీఓ ద్వారా రూ.4వేల కోట్లకు పైగా నిధులతో కొడంగల్-నారాయణపేట్ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కొడంగల్ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్, ఎండీ.యుసుఫ్, ఏన్గుల భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, వెంకట్‌రెడ్డి, నయ్యూం,దాము,అనంద్‌రెడ్డి పాల్గొన్నారు.

## గ్రూప్-1 పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు

### జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన బందోబస్తను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ కోటి రెడ్డి మాట్లాడుతూ..జిల్లాలోని వికారాబాద్, తాండూరు,పరిగి,యాలాలలోమొత్తం 13 గ్రూప్-1 పరీక్ష కేంద్రాలు ఉన్నాయి.మొత్తం 5468 మంది అభ్యర్థులు ఉన్నారని ,పరీక్ష కేంద్రాల దగ్గర ఎలాంటి ఆటంకాలు కల్గకుండా కట్టుదిట్టంగా బందోబస్తను ఏర్పాటు చేయడం జరిగింది.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది .కావున ఎవ్వరు కూడా గుంపులు గుంపులుగా గుమికుడి ఉండవద్దు,ఇట్టి విషయం పైన పోలీస్ అధికారులకు సహకరించాలని,అభ్యర్థులకు ట్రాఫిక్ లేదా ఇతర ఏదైనా ఇబ్బంది ఉంటే డైల్ 100కి కాల్ చేసి పోలీస్ అధికారుల సహాయం తీసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.